


## బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలి

**భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :** బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ మీటింగ్ హాలులో జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గత సెప్టెంబర్ వరకు 631 కోట్లు వ్యవసాయ పంట రుణాలుగా అందజేయడం


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 08, డిసెంబర్ 2022 16 పేజీలు


# రుణ మాఫీ .. అయ్యేనా?



2 లో..

లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ

నాలుగేళ్లుగా ఎదురుచూపులు

కొత్త రుణాలకు నోచని రైతులు

హామీలు విస్మరించిన ప్రభుత్వం

**నడిగూడెం, ప్రభాతవార్త :** 2018 ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులు తీసుకున్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడంతో రైతాంగం ఎంతో ఆశతో ఎదురుచూస్తోంది. నాలుగేళ్లుగా రుణాలు మాఫీ చేస్తారని కళ్లు కాయలు కాచేలా చూస్తున్నారు. పంటల సాగు నిమిత్తం ఒక్కొక్క రైతు రూ. 35 వేల నుండి లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్నారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, వాణిజ్య బ్యాంకుల నుండి రుణాలు పొందారు. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం తప్పనిసరి పరిస్థితుల్లో రుణాలు తీసుకుని పంటలు సాగు చేశారు.



2వ పేజీలో

## విద్యార్థుల ప్రయాణానికి .. భద్రత ఏదీ?

నిబంధనలు ఉల్లంఘన

అస్తవ్యస్థంగా విద్యార్థుల రవాణా వ్యవస్థ

ప్రమాదకరంగా స్కూల్ బస్సుల్లో ప్రయాణం

శ్రద్ధ పెట్టని అధికార యంత్రాంగం

పిల్లల ప్రయాణాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాల యాజమాన్యాలు



**చింతలపాలెం, ప్రభాతవార్త** తమ పిల్లలు బాగా చదివి ప్రయోజకులు కావాలనే ఉద్ధేశ్యంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలను సమకూరుస్తున్నారు. కొందరు సదరు పాఠశాలల యాజమాన్యాలు ఏర్పాటు చేసిన బస్సుల్లో సాగనంపుతున్నారు. అయితే వారు ఇంటికి వచ్చే వరకు తల్లిదండ్రులను భయం వెంటాడుతుంది. కారణం పరిమితికి మించి పిల్లలను ఎక్కించుకొని ప్రయాణం సాగించడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందని భయపడిపోతున్నారు. ఎక్కువ మందిని ఎక్కించుకుంటే డబ్బులు కలిసి వస్తాయనే ఆలోచనతో ఇలా ప్రమాదకరంగా పిల్లలను బడికి తీసుకు వెళుతున్నారు. దీనికి అధికారులే అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే నష్టాన్ని అంచనా వేయలేం. దిన దినగండంలో విద్యార్థుల ప్రయాణం.. ఇంటి నుండి స్కూల్‌కు వెళ్లిన పిల్లలు క్షేమంగా ఇండ్లకు తిరిగి వచ్చేంత వరకు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. దూర ప్రాంతాల నుండి తల్లిదం డ్రులు తమ పిల్లలను

2వ పేజీలో

## కలెక్టర్.. ఆకస్మిక తనిఖీ

**నూతనకల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గుండ్లసింగారంలోని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి మెనూ తప్పకుండా పాటించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. వారి వెంట తహసిల్దార్ జమీరుద్దీన్ ఆర్ఐ సుప్రజ సర్పంచి తీగల కరుణాశ్రీ గిరిధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



2లో...

## దేహదారుడ్య పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త** కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దేహదారుడ్య పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేహదారుడ్య పరీక్షలకు 26433 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు వారిలో మహిళా అభ్యర్థులు 4830 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలు, విమర్శలకు తావు లేకుండా దేహదారుడ్య పరీక్షలు జరిగే గ్రౌండ్ మొత్తం సిసి కెమెరాల నిఘా పెట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, పోలీస్ ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.



## సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీ

### ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**నల్లగొండ కలెక్టరేట్, 07, ప్రభాతవార్త:** సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్త క్యాంపు కార్యాలయంలో విరాళం అందజేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయుధ దళాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయం అందించాలని అన్నారు. ఈ ర్యాలీలో ప్రాంతీయ సంక్షేమ అధికారి మక్బూల్ అహ్మద్, సిబ్బంది శివకుమార్, అంజద్ షరీఫ్, నర్సింహస్వామి, మాజి సైనికులు, ఎన్‌సిసి, స్కౌట్ అండ్ గౌడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రుణ మాఫీ అయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి..)

ఏ రాజకీయ పక్షమైనా అధికారంలోకి రావాలన్నా ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తాయి. అవకాశాన్ని బట్టి పరిస్థితులకు అనుగుణంగా కొన్ని అమలు చేస్తారు. మరికొన్నింటిని పక్కన పెడతారు. రాజకీయపక్షాల నైజం అందరికీ తెలిసిందే. ఇచ్చిన హామీలు అమలు చేస్తారని ప్రజలు ఆశించడం సర్వసాధారణం. అవి అమలుకు నోచుకోకపోతే విమర్శలకు పాల్పడడం, ఎదురుచూడడం పరిపాటి. 2018 ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులు తీసుకున్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడంతో రైతాంగం ఎంతో ఆశతో ఎదురుచూస్తుంది. నాలుగేళ్లుగా రుణాలు మాఫీ చేసా_ రని కళ్లు కాయలు కాచేలా చూస్తున్నారు. పంటల సాగు నిమిత్తం ఒక్కొక్క రైతు రూ. 35 వేల నుండి లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్నారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, వాణిజ్య బ్యాంకుల నుండి రుణాలు పొందారు. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం తప్పనిసరి పరిస్థితుల్లో రుణాలు తీసుకుని పంటలు సాగు చేశారు. పలు ప్రతిబంధకాల కారణంగా పంట దిగుబడి తగ్గి నష్ట పోయినప్పటికీ భరించారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందేమోనని భావిస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ఎన్నో పర్యాయాలు ఆందోళన చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రభుత్వం రూ. 25 వేల లోపు రుణం తీసుకున్న రైతుల వివరాలు తీసుకుని వారికి రుణమాఫీ చేసింది. రూ. 25 వేలు రుణం తీసుకున్న రైతులు గ్రామాల్లో చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. లెక్కలను పరిశీలిస్తే నూటికి 10 మందికి మాత్రమే రుణమాఫీ జరిగినట్లు సమాచారం. ఎక్కువ మంది రైతులు రూ. 35 వేలకు పైగానే రుణాలు తీసుకున్నట్లు లెక్కలు చూపుతున్నాయి. ఈ క్రమంలో రుణాలు మాఫీ అవుతాయేమోనని రైతులు భావిస్తూ చెల్లించడం లేదు. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రుణాలను చెల్లించని రైతుల ఖాతాలను బ్యాంకర్లు హోల్డ్‌లో ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలో లావాదేవీలు నిలిచిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి ఖాతాలను రెన్యువల్ చేయించుకున్నారు. లావాదేవీలను నిర్వహించుకుంటున్నారు. రైతుబంధు పథకం పెట్టుబడి పైకం మినహాయిస్తే రైతుల ఖాతాల్లో ఎలాంటి పైకం జమ అయినప్పటికీ బ్యాంకర్లు లోను కింద జమ చేసుకుంటున్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి వచ్చిన పైకం నేరుగా ఖాతాల్లో జమ కాగానే బ్యాంకుల్లో తీసుకున్న రుణం కింద జమ చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తీసుకున్న రుణం చెల్లించాలని కొందరు బ్యాంకర్లు నోటీసులు ఇస్తున్నట్లు రైతులు అంటున్నారు. కొత్తగా పంట రుణాలు కూడా ఇవ్వడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో పలువురు రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తెచ్చుకుని వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పంట సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. పంట దిగుబడి వచ్చిన తరువాత వచ్చిన లాభం వడ్డీలు చెల్లించేందుకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రుణాలు పొందలేక అప్పు తెచ్చి వ్యవసాయం చేయాలంటే రైతులకు భారమైంది. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోతే రైతులు రుణాలు చెల్లించేవారు. రూ. 25 వేలలోపు రుణం తీసుకున్న వారికి మాఫీ కావడంతో తమకు కూడా మాఫీ అవుతుందేమోనని రైతులు ఆశతో ఉన్నారు. అందుకే తీసుకున్న రుణాల వడ్డీలను చెల్లించి ఖాతాలను రెన్యువల్ చేయించుకుంటున్నారు. ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలులో భాగంగా ఏకకాలంలో పంట రుణాలను మాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు.

### ఇచ్చిన హామీని అమలు చేయాలి: మారిశెట్టి నర్సింహరావు, రైతు



లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకోవాలి. మాఫీ చేయకపోతే రైతులు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏకకాలంలో రుణమాఫీ చేయాలి.

# బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందని, దీనిలో దీర్ఘకాలిక రుణాలు 297 కోట్లతో మొత్తం 927 కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ రుణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని రైతులు పంట రుణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్రస్థాయంలో శ్రద్ధ కనబర్చాలని అన్నారు. సూక్ష్మ రుణాల క్రింద సూక్ష్మ, చిన్న, మద్య స్థాయి పరిశ్రమకుల గాను 167 కోట్లు ఇవ్వడం జరిగిందని విద్యారుణాలుగా 8 కోట్లు, గృహ రుణాలుగా 19 కోట్లు అందించడం జరిగిందని అంతేకాకుండా ప్రాదాన్యతా రంగాలకు 13 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. ఎస్సి, ఎస్టి లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందజేసి ప్రయోజనం కల్పించాలని, జిల్లాలో 11,903 మహిళా సంఘాలకు 518 కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని దీనిలో ఇప్పటివరకు 5714 సంఘాలకు గాను 334 కోట్లు అందించి 57 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, అర్హత ఉన్న సంఘాలకు వెంటనే రుణాలు అందించాలని అన్నారు. మెక్మా కింద 680 సంఘాలకు గాను 315 సంఘాలకు 42 కోట్ల 50 లక్షలకు 23 కోట్ల 6 లక్షలు రుణాలు అందించడం జరిగిందని వీది వ్యాపారులకు అందించే రూ.20 వేల రుణానికి 4242 వీధి వ్యాపారులకు 8 కోట్ల 48 లక్షల 40 వేలకు గాను 2078 వ్యాపారులకు 4 కోట్ల 15 లక్షల 60 వేలు అందించి 54 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. ఈ నెల 20 లోగా 5 నుండి 10వ తరగతి చదువుతున్న ఎస్సి,ఎస్టి విద్యార్థులకు రాజీవ్ విద్యాజీవన పథకం కింద జిరో బ్యాలెన్స్ అకౌంట్స్ ఎలాంటి జాప్యం లేకుండా ఓపెన్ చేయాలని తద్వారా 1800 మంది విద్యార్థులు లబ్దిపొందుతారన్నారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబందించిన లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ రుణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. నాబార్డ్ ద్వారా 2023-24 సంవత్సరానికి గాను వార్షిక రుణ ప్రాణాలికలను విడుదల చేశారు. జిల్లాలో 3508 కోట్ల రుణ లక్ష్యంగా నిర్ణయించగా వ్యవసాయ రంగానికి 2976 సూక్ష్మ రుణ ప్రణాళికకు 353 విద్యారంగానికి 25, గృహనిర్మాణానికి 116, ఇతర మౌళిక వసతులకు 21, సోలార్ ఎనర్జీకి సంబందించి 15 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్దం చేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ అధికారి కె.రామకృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ది అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, ఆర్బిఐ జిల్లా అధికారి శివరామన్, నాబార్డ్ డిడిఎం వినయ్‌కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, పశువైద్య అధికారి కృష్ణ, మెక్మా డైరెక్టర్ రమేష్, మత్స్యశాఖ అధికారి రాజారాం, మున్సిపల్ అధికారులు, వివిద బ్యాంకుల ప్రతినిధిలు పాల్గొన్నారు.

# నేడు భువనగిరి హోంమంత్రి రాక

భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :



భువనగిరి పట్టణంలోని దర్గా అజరత్ జమాలుల్ బహార్ రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసిఉల్లాఖాన్ రానున్నట్లు జమాలే బాహర్ దర్గా సజ్జదే నసీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల ప్రయాణానికి భద్రత ఏదీ?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తూ స్కూల్ యాజమాన్యాలు ఏర్పాటు చేసిన బస్సులకు ఫీజులు చెల్లిస్తూ పంపిస్తునా న్నరు. కానీ అభం శుభం తెలియని పిల్లలు తాము ఏ విధంగా ప్రయాణిస్తున్నామో, ఎలాంటి ప్రమాదాలు ఎదురవుతాయో తెలియని స్థితిలో నిత్యం దినదిన గండంలా పాఠశాలకు వెళ్లి వస్తున్నారు. ఎక్కడ ఏ ప్రమాదం పొంచి ఉందో తెలియని స్థితి ఆ పసి హృదయాలలో కనిపించదు. బస్సులలో, ఆటోలలో స్కూల్ బ్యాగ్‌లు, లంచ్ బాక్స్‌ల బ్యాగ్‌లతో కిక్కిరిసి ఉన్నప్పటికీ వారి ప్రయాణం నిత్యం అలాగే సాగుతుంది. మండలంలో అనేక గ్రామాల నుండి నిత్యం వందలాది మంది విద్యార్థులు మేళ్లచెరువు, మఠంపలి ్ల, చింతలపాలెంలలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలకుకిలో మీటర్ల కొద్ది ప్రయాణిస్తూ ప్రైవేట్ విద్యా సంస్థలలో చదువుకుంటున్నారు. స్కూల్ ఫీజులతో సహా రవాణా ఛార్జీలు సైతం చెల్లిస్తున్నప్పటికీ విద్యార్థులను స్కూల్ బస్సులు, వ్యాన్లలో పరిమితికి మించి ఎక్కించి నిత్యం అసౌకర్యాల మద్య విదా ్యర్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విదా ్యర్థులు ఫీజులు చెల్లించినప్పటికీ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయడం లేదంటూ పలువురు తల్లిదండ్రులు ఆరోపణ చేస్తున్నారు. యాజమాన్యాలు అధిక మొత్తం లో గిట్టుబాటు కావాలనే ఉద్దేశ్యంతో కెపాసిటికీ మించి విద్యార్థులను ఫిట్‌నెస్ లేని బస్సులలో, ఆటోలలో ఎక్కిసు _న్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర ్యలు తీసుకోవాలని, పాఠశాలల యాజమాన్యాలు స ్పదించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

### ప్రైవేట్ యాజమాన్యాలు పాటించాల్సిన నియమాలు..

1. బస్సు ఎడమ వైపున పాఠశాల పేరు, సెల్‌ఫోన్ నెంబర్, పూర్తి చిరునామా స్పష్టంగా కనిపించేలా రాయాలి.



2. బస్సు డ్రైవర్ వయసు 60 సంవత్సరాలు మించకుండా 40 సంవత్సరాల్లోపు ఉండకూడదు.
3. బస్సు డ్రైవర్ ఆరోగ్య పట్టికను నిర్వహించాలి.
4. డ్రైవర్‌కు ప్రతిమూడు నెలలకొకసారి బిపి, షుగర్, కంటిచూపు వంటి ఆరోగ్యపరీక్షలను పాఠశాల యాజమాన్యాలే చెల్లించాలి.
5. డ్రైవర్‌ను నియమించే ముందే అతని లైసెన్స్ విషయం ఆర్టీఏ అధికారుల వద్ద ఎంక్వైయిరీ చేయించాలి.
6. బస్సును కనీసం 5 సంవత్సరాలు నడిపిన అనుభవం ఉన్న వారినే నియమించుకోవాలి.
7. డ్రైవర్ నియామకం గురించి పాఠశాల యాజమాన్యం పేరెంట్స్ కమిటిని తెలిపాలి.
8. బస్సు కండిషన్, బాహ్య పరికరాలు, వైపర్స్, లైటింగ్ తీరును తెలుసుకునేందుకు ప్రిన్సిపాల్, పేరెంట్స్ కమిటీలు తనిఖీలు చేయాలి. మరీ ముఖ్యంగా బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పట్టిక బస్సులో తప్పకుండా ఉండాలి. విద్యార్థుల పేర్లు, తరగతులు, ఇండ్ల చిరునామా, వారు దిగవలసిన స్థలం వివరాలు జాబితాలో ఉండాలి.

# ఉదయసముద్రం ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

## అపర భగీరథుడు సీఎం కేసీఆర్ - చిరుమర్తి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీటిని అందించే నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టును అతి త్వరలో లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం ఆయన బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడి జరుగుతున్న పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టు సంబంధిత అధికారులతో జరుగుతున్న పనులు మరియు ఇంకా జరగవలసిన పనులపై ఆరా తీశారు.వచ్చే మూడు నెలల్లో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలన్న కేసీఆర్ ఆదేశానుసారం మంత్రులు కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడిల చొరవతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో బాగంగా లాండ్ అక్విజిషన్‌కు కూడా రైతులు సహకరించారని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో అనేక పెండింగ్ ప్రాజుక్టులే కాకుండా నూతన ప్రాజెక్టులను కూడా పూర్తి చేసి సాగు నీరందించేందుకు శ్రీకారం చుట్టి పూర్తి చేసి చూపిస్తున్న పార్టీ టీఆర్ఎస్ అని అన్నారు.ప్రపంచంలో అతి పెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టుకు తానే ఇంజనీరు అయి నిర్మించిన కేసీఆర్ ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో అపర భగీరథుడు లాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజెక్టులు పూర్తి చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రాజెక్టుకు సంబంధించి మిగతా చిన్న చిన్న పనులు ఇంకా ఏమైనా ఉంటే వేగవంతం చేయాలని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,అశోక్ రెడ్డి, చిరుమర్తి యాదయ్య, మేడి శంకర్, దోసపాటి విష్ణుమూర్తి,మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ,పరిసర గ్రామాల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

## - హాజరు కానున్న ఎమ్మెల్యేలు

*చింతపల్లి డిసెంబర్ 07 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోని మాల్ మార్కెట్ యార్డ్‌లో నేడు సిసి రోడ్లు, రైతుల కోసం వేయనున్న షట్టర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్, గోపిడి కృష్ణారెడ్డి, జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డిలు హాజరు అవుతున్నట్లు చింతపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి మండల టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

# గ్రామ అభివృద్దే ప్రధాన ఆశయం

## - పందిళ్లపల్లి శంకరరెడ్డి

*మేళ్ళచెరువు డిసెంబర్ 07 ప్రభాతవార్త*



స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ మేళ్లచెరువు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయటమే ప్రధాన ఆశయంగా అందరం పని చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామ పరిశుభ్రతకు, వీధిలైట్లకు సిబ్బంది అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయితీ ఆవరణలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనానికి ఉచితంగా స్థలం కేటాయించి నిర్మాణమునకు సహకరించినందుకు మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులందరినీ సత్కరించారు. గ్రామ అభివృద్ధి గురించి, ప్రజా సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఇర్ల నారాయణరెడ్డి, కర్నాటి లక్ష్మినర్సింహారెడ్డి, కాచిరాజు లక్ష్మీనర్సింహారావు తోపాటు ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్ధులకు ఏకరూప దుస్తులు పంపిణీ

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 07 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్ధులకు ప్రభుత్వం నుండి సరఫరా అయిన ఏకరూప దుస్తులను ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వరాల కిరణ్మయి, ప్రదానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవిలు విద్యార్ధులకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్ధులకు దుస్తులు పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, యాదగిరి, సఫియా, కృష్ణయ్య, వరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తీదేడులో ఇరుముడి కట్టుకుంటున్న ఆంజనేయస్వామి భక్తులు

*చింతపల్లి డిసెంబర్ 07 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో మద్దిమడుగు దర్శనానికి వెళ్ల ఆంజనేయస్వామి భక్తులు బుధవారం గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఆంజనేయస్వామి భక్తులు 42 రోజులు దీక్ష చేపట్టి మద్దిమడుగు ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు బయలుదేరి వెళుతున్నారు. ఇరుమడి కార్యక్రమంలో రవికుమార్, మార్ల కొండలస్వామి, మునగాల అశోక్‌చారి, బొడ్డు ఆంజనేయులు, గురుస్వాములు, గ్రామప్రజుల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి మందిరంలో ఘనంగా దత్త జయంతి

*చింతపల్లి డిసెంబర్ 07 ప్రభాతవార్త*





చింతపల్లి మండలకేంద్రంలోని స్థానిక సాయిబాబా మందిరంలో దత్త జయంతిని పురస్కరించుకొని బుధవారం సాయి మందిరంలో 101 కలశాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద పండితులచే అత్యంత వైభవోపేతంగా వేలాది మంది భక్తుల నడుమ దత్త జయంతిని నిర్వహించారు. ప్రతి ఏటా జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా ఆలయ కమిటి నిర్వాహకులు దత్త జయంతి కార్యక్రమాన్ని అన్ని విధాలుగా సమకూర్చి ఆలయప్రాంగణంలో 101 కలశాలతో ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి కాకుండా ఇతర ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు దత్త జయంతికి హాజరయ్యారు. ఉదయం 5 గంటల నుండే షిర్డీ సాయిబాబాకు పాలాభిషేకం, పుష్పాభిషేకం, చందనాభిషేకం, తదితర కార్యక్రమాలతో అభిషేకంసాయిబాబాకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయునికి నూతన వస్త్రాలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంకాలం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఈ కార్య క్రమానికి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సాయిబాబా భక్తులకు వేద పండితులు దత్త జయంతి ప్రాముఖ్యత గురించి సమగ్రంగా వివరించారు. అదేవిధంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు షిర్డీ సాయిబాబా ప్రవచనాలను భక్తులకు వివరించారు. దత్త జయంతికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు సకల సౌకర్యాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ, కోశాధికారి ఊరె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కమిటి సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీను, వేద పండితులు, సాయి మందిర భక్తబృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి భక్తబృందం పాడిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# నేరేడుచర్లలో కొనసాగుతున్న రహదారి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండిరూ.15 కోట్లు మంజూరు కాగా ప్రధాన కూడలి నుండి రామాపురం రోడ్డు, పాత నేరేడుచర్ల రోడ్డు, జాన్‌పాడ్ రోడ్‌విస్తరణ పనులను చేపట్టారు. రామాపురం రహదారి నిర్మాణానికి రూ.1.31 కోట్లు, మురుగు కాలువ నిర్మాణానికి రూ.1.06 కోట్లు, విద్యుత్ దీపాలకు రూ.40 లక్షలు పాత నేరేడుచర్ల రహదారి నిర్మాణానికి రూ.88 లక్షలు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.1.32 కోట్లు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.38 లక్షలు, జాన్‌పాడ్ రోడ్ నిర్మాణానికి రూ.2.36 కోట్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.2 కోట్లు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.43 లక్షలు మంజూరు కాగా పనులు చేపట్టారు. ప్రస్తుతం రామాపురం రోడ్, పాత నేరేడుచర్ల రోడ్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అనంతరం జాన్‌పాడ్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

# రాష్ట్రాలలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఐ నాయకుల డిమాండ్

*చింతలపాలెం డిసెంబర్ 07 ప్రభాతవార్త*



రాష్ట్రాలలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటి ఛలో రాజ్‌భవన్ ముట్టడి పిలుపు మేరకు బుధవారం హైద్రాబాద్‌కు బయలుదేరిన సిపిఐ నాయకులను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చి బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం కోసం గవర్నర్లను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఎన్ని అరెస్టులు, నిర్బంధాలు చేసినా రాజధాని ముట్టడి నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. గవర్నర్లను అడ్డం పెట్టుకొని పెత్తనం చలాయించాలని చూడటం దారుణమన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల సిపిఐ నాయకులు జియాలుద్దీన్, చింతిర్యాల రవి, అంకరాజు, వీరబాబు, శ్రీనివాసరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వర సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు ప్రారంభం



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో ఈ నెల 9న మల్లేశ్వరస్వామి రమ సమేత సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిష్టల సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే ప్రతిష్ట మహోత్సవాల పూజా కార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. ఆలయ పూజారి మోలుగు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ఈనెల 7,8,9 తేదీలలోపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 9న విగ్రహ ప్రతిష్టతో పాటు రమా సమేత సత్యనారాయణ స్వామి శాంతి కళ్యాణాన్ని కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చినవెంకటరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు కె.సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, సైదిరెడ్డి, మాశెట్టి హరిబాబు, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిన్నపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి డిసెంబర్ 07 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక



పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం అందించడం అభినందనీయం

పెన్‌పహాడ్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి దాతలు విరాళాన్ని అందించడం అభినందనీయమని సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి అన్నారు ఆలయ నిర్మాణ పనులలో భాగంగా గ్రామానికి చెందిన మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గుర్రం అమృతా రెడ్డి రూ.1,00, 116/- ఒక లక్ష నూట పదహారు రూపాయలు) అందజేయగా పాల్గొని మాట్లాడారు ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహరించాలని కోరారు అనంతరం వారితోపాటు ఆలయ నిర్మాణానికి బాధర బోయిన వీరబాబు రూ.25,000 బీరెల్లి అనసూయమ్మ కూతుర్లు



రూ. 25,000అందజేసిశ్రీ ఆంజనేయ స్వామి కళాపకర్షణ కార్యక్రమంలో భాగంగా ఆంజ నేయస్వామి పురాతన రాతి విగ్రహాన్ని కదిలించి మరల పునర్ స్థాపితం ఏర్పాటు చేయుటకు యజ్ఞ యాగాలు హోమగుండం కార్యక్రమం, పూజా కార్యక్రమాలు గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరిగినది..ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బిజిగ గోపి, ఆలయ నిర్మాణ ఇంచార్జ్ పోతు గంటి మల్లికార్జున్, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకటరావు గౌడ్, మైనంపాటి పెద్ద వెంకటరెడ్డి, సురభి వెంకటేశం గౌడ్, కీర్తి ఎలమంచయ్య గౌడ్ ఆలయ అర్చకులు, చినపంగి తిరపయ్య విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఆంజ నేయస్వామి ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్

మోతే, డిసెంబర్ 07, ప్రభాతవార్త:

జర్నలిస్టుల వృత్తి గౌరవపదమైన వృత్తి అని, సమాజానికి వారు చేస్తున్న సేవలు గొప్పవని, కానీ వారు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలం మంజూరు చేసి పక్క ఇల్లునిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోతే మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టుల కు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనేక ప్రజా సమస్యలను వెలికితీస్తూ వాటి పరిష్కారం



కోసం నిరంతరం వార్తలు రాసే జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన భద్రత లేదన్నారు. 90 శాతానికి పైగా జర్నలిస్టులు పేద, దిగువ మధ్య తరగతికి చెందిన వారే అయినందున వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ,అధికారులు తక్షణమే చొరవచూపి మోతే మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పక్కా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. లేనియెడల జర్నలిస్టులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# దర్గా అభివృద్ధికి సహకరించాలని వినతి

అర్వపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా అభివృద్ధికి సహకరించి, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో కలిసి వినతి పత్రం అందించినట్లు దర్గా ఖాదిం ఎండి మౌలానా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరసానికి ప్రతీకగా హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా ఉత్సవ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు.ఈనెల 23 నా గంధం ఊరేగింపు, 24న దీపారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈనెల 23 నుండి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం పురస్కరించుకొని దర్గా రోడ్డు మరమ్మత్తులు చేయించి, మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ని కోరగా సానుకూలంగా స్పందించి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు . ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఏపీ ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేసిన కురుమలు

ఆలేరు టౌన్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో 11 న జరిగే దిడ్డి కొమురయ్య విగ్రహా ఆవిష్కరణకు పత్రికను ఆంధ్రప్రదేశ్ హిందూపురం పార్లమెంట్ సభ్యులకు గోరంట్ల మాధవ్ దిడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కమిటీ అధ్యర్యంలో బుధవారం రోజున ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వస్పరి శంకరయ్య,దిడ్డి కొమరయ్య విగ్రహ కమిటీ అధ్యక్షులు ఎగిరి శ్రీశైలం, టీపీసీసీ నెంబర్ బిర్లా ఐలయ్య, ఎంపీపీ చీర శ్రీశైలం ,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నరసింహులు,కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరపు రాములు,కురుమ సంఘం జిల్లా కార్యదర్శి కాటూరి అచ్చయ్య,యాదగిరిగుట్ట కురుమ సంఘం మండల అధ్యక్షులు కౌ డే మహేందర్ ,పత్తి వెంకటేష్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులుగా బోనగిరి గణేష్, వడ్డేమను విప్లవ్

ఆలేరు టౌన్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ యాదాద్రి బువనగిరి జిల్లా కమిటీ సభ్యులుగా బోనగిరి గణేష్ వడ్డెమాను విప్లవ్ లను నూతనంగా జిల్లా కమిటీలోకి ఆహ్వానించినట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుగ్గ నవీన్ గడ్డం వెంకటేష్ తెలిపారు. దినేష్ గార్డెన్‌లో జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో చివరి రోజు జరిగిన వర్క్ షాప్ లో వారిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో యువజనలు ఎదుర్కొంటున్న సమస్యల మీద స్థానికంగా ఉన్న సమస్యల మీద యువజన సంఘం ఆధ్వర్యంలో నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహించి డివైఎఫ్ఐ అభివృద్ధికి కృషి చేసే విధంగా పని ఉండాలని డివైఎఫ్ఐ సంఘ నిర్మాణం కోసం పని చేస్తామని వారు తెలిపారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ కౌడి సురేష్ ఉప్పలపల్లి బాలకృష్ణ సహాయ కార్యదర్శి నాగ ఉపేందర్ చెన్న రాజేష్ ఎండి ఖయ్యూం దయ్యాల మల్లేష్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## ఎస్సై వై. ప్రసాద్ గౌడ్

నూతనకల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



నేటి సమాజంలో రోజురోజుకు ఎక్కువవుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై వై ప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ ఓటిపి, ఫోన్ పే, గూగుల్ పే వంటి ఎకౌంట్లకు సంబంధించిన ఓటీపీలను, సీక్రెట్ నెంబర్లను ఎవరికి తెలియపరచవద్దని విద్యార్థులకు సూచించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మీ మొత్తాన్ని పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930 నెంబర్ కు డయల్ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎస్సై రమణ,పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,సాయికుమార్, సందీప్, రాజేశ్వరి, రమేష్ పోలీస్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం సిఐ

ఆలేరు టౌన్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటి, గ్రామాలలో ఎలాంటి ఆవంతారాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని ఆలేరు సీఐ రవిన్రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వంత లాభం కోసం కులాల మధ్య చిచ్చుపెట్టడం వంటి కార్యక్రమాలు చేయకూడదన్నారు. ప్రభుత్వం అందరికి సమన్యాయం చేస్తుందన్నారు. 1026 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో రెవెన్యూ యంత్రాగం పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం నిర్ణయాన్ని బట్టి ప్రభుత్వ భూమి కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ ఇద్రిస్ అలీ, ఏ ఎస్ ఐ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలతో పని చేయిస్తున్న వారిపై చర్య తిస్కోవాలి

ఆత్మకూరు ఎస్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాత సూర్యాపేట ఉన్నత పాఠశాలలో గత నాలుగు రోజులుగా నీటి సమస్య కారణంగా స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరుగు దిడ్లు వాడకానికి సైతం పిల్లలే బైట వ్యవసాయ బోరు వద్ద నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని మనం ఫౌండేషన్ అధ్యక్షులు గంపల కృపాకర్ అన్నారు. ఈ విషయాన్ని బుధవారం సర్పంచ్ దృష్టికి మరియు మండల విద్యాశాఖ అధికారి ధారాసింగ్ దృష్టికి తీసు కెళ్లారు. ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ స్కూల్ పిల్లల తో పని చేయించడం చట్టరీత్యా నేరమని పిల్లల్ని నీళ్ల తెచ్చుకోవడానికి రోడ్డుపై వదిలిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్లో ఉన్నటు వంటి ఒక చేతి పంపును రిపేర్ చేపిస్తే ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

# కాల్వల మరమ్మత్తుల పనులు చేపట్టాలని రైతులు ఆందోళనలు

## అధికారులతో కలిసి కాల్వలను పరిశీలించిన ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి





**పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్07 ప్రభాతవార్త:** ఏఎమ్మార్పీ ప్రాజెక్టు పరిధిలోని సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు సంబంధించిన మరమ్మతుల పనులను వెంటనే చేపట్టి రైతుల పంటపొలాలకు సాగునీటిని అందించాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు.సోమవారం నాడు మండలంలోని మల్లాపురం గ్రామాలలోని రైతులు పంటపొలాల చివరి రైతులకు సాగునీరు అందక చాల ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే రవిందర్‌కుమార్ చేపట్టిన మన ఊరు-మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా రైతులు ఎమ్మెల్యేగారికి విన్నపించుకోవడం జరిగింది, డి-7 పైన ఉన్న 1ఎల్ మైనర్ కాల్వ క్రింద రాంపురం,యర్రకుంటతండా,మల్లాపురం గ్రామాల సందబందించిన వేయి ఎకరాల రైతుల పంటపొలాలకు సాగునీరు అందక చాలా ఇబ్బందులు పడతున్నామని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేయడం జరిగింది,ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబందించిన అధికారులను పరిశీలించాలని ఆదేశించడం జరిగింది, వర్షాల కారణంగా కాల్వలో జమ్ము,చెట్ల పొదలు,లైనింగ్ లేకపోవడంతో కాల్వ పూర్తిగా మట్టితో పుడుకపోవడం జరిగింది,మల్లాపురం గ్రామంకు సంబందించిన 1ఎల్ మైనర్ కాల్వను ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి డిఈ నాగయ్యతో కలిసి పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే మరమ్మతులకు సంబందించిన చర్యలను చేపట్టి రైతులకు సాగునీరు అందేలా చూడలని అన్నారు.అదేవిదంగా మండలంలో ఎఏమ్మార్పీ ప్రాజెక్టు పై ఉన్న డిస్ట్రిబ్యూటరి కాల్వలను అధికారులు పరిశీలించి మరమ్మతులు చర్యలకు చోరవ చూపాలని అన్నారు.

# ఫార్మాకంపెనీ పనులు నిలిపివేయాలి

### మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిసి గట్టుప్పల్ మండల నాయకులు



**చండూరు/గట్టుపల్,07, డిసెంబర్,ప్రభాత వార్త:** గట్టుపల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఫార్మాకంపెనీతో చేనేత పరిశ్రమ మనుగడ కోల్పోతుందని, కంపెనీ పనులు నిలిపి వేసిచేనేత రంగాన్ని కాపాడాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు.బుధవారం మండల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం, జెడ్‌పిటిసి కర్నాటి వెంకటేశంలు మంత్రిని కలిసి ఫార్మాకంపెనీ పనులు నిలిపివేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.గత 6 సంవత్సరాలుగా రైతులు, చేనేత కార్మికులు,గీత కార్మికులు,ప్రజా ప్రతినిధులతో కలిసిపోరాటం చేసి పనులు ఆపామని గుర్తు చేశారు.ఇప్పటికే ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న గ్రామాలలో ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మా కంపెనీలకు స్థలాలు ఇస్తూండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులతో మాట్లాడి పనులు ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్‌పిటి నామాని గోపాల్, ఎంపిటిసి అవ్వారి గీతా శ్రీనివాస్,గట్టుపల్ మాజి గ్రామశాఖ అధ్యక్షులు బండారి చంద్రయ్య, కార్యదర్శి ఇడం గణేష్, మాజి సర్పంచ్ కర్నాటి అశోక్,మంగ వెంకటేశ్, కుండెం వెంకటేశ్, బొడిగె వెంకటేశం,జైగౌడ్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మాదగాని వెంకటేష్‌గౌడ్, చరిపల్లి రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్ష



**మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వెలుగురవి ముదిరాజ్ సూచనలతో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం మాడ్గులపల్లి మండలం ధర్మపురం గ్రామంలోని ముదిరాజ్ కుటుంబ సభ్యులతో నూతన మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు చేయుటకు గాను వృత్తి నైపుణ్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యాక్షులు రాశికం హనుమయ్య ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఉన్నటు వంటి ప్రతి గ్రామంలో నూతన సొసైటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలను మత్స్య కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అధికారులతో పాటు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు తవిటి సైదులుముదిరాజ్, ఉపాధ్యాక్షుడు తవిటి లక్ష్మణ్ ముదిరాజ్, సొసైటీ సభ్యులు సింగారపు యాదయ్య, సింగారపు శ్రీనివాస్, సింగారపు అర్జున్‌తో పాటు మత్స్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం



**మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** నల్లగొండ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలకేంద్ర పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన దేవిరెడ్డి సంజీవరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నల్లగొండ పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ బుధవారం మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కట్టా సిద్ధార్థరెడ్డి, కట్టా బ్రహ్మానందారెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, కట్టా లింగారెడ్డి, నిర్మటి శోభన్‌బాబు, నిమ్మల వెంకట్‌రెడ్డి, మండల దుర్గయ్య, మాదవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎంపి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం



**కేతేపల్లి,07,డిసెంబర్,ప్రభాతవార్త:** మండలంలోని చెర్కుపల ఇల గ్రామనికి చెందిన పులుసు దయాకర్ ఇటీవల మృతి చెందడంతో విషయం విషయం తెలుసుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కార్యకర్తల ద్వారా మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేతేపల్లి ఎంపిపి శేఖర్, సింగిల్ విండో చైర్మన్ బొళ్ల వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ గార్లపాటి సుధీర్‌రెడ్డి,మత్స్యశాఖ చైర్మన్ వెంకట్, యల్లయ్య, చిరంజీవి, సీతారామ్‌రెడ్డి ఉన్నారు.

# అగ్రోస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ అభివృద్ధి చైర్మన్‌గా ఇటీవల నియమితులైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, జడ్‌పిటిసి తిప్పన విజయ సింహారెడ్డిని బుధవారం స్థానిక కనకదుర్గ దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ చైర్మన్ బంటు శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు మల్గం రమేష్, ఉదయ్‌భాస్కర్, సలీం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల హన్మంతరెడ్డి, ఉబ్బపల్లి సోమయ్య, ఉబ్బపల్లి మధు, సత్యం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దళితబంధు వర్తింప చేయాలి

**మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం పని భద్రత కల్పించాలని వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తిరుపతి రాంమూర్తి, మల్లు గౌతమ్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికులకు దళితబంధు వర్తింప చేయడంతో పాటు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరారు. జీవో 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి, పాపిరెడ్డి, సిహెచ్ వెంకన్న, వెంకటేశ్వర్లు, మోహన్, లింగమ్మ, లక్ష్మమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడివో



**చండూరు 07, డిసెంబర్,ప్రభాత వార్త:** మండల పరిధిలోని బంగారిగడ్డ, ఇడికూడ ,తాస్కని గూడెం గ్రామ పంచాయితీలలో వన నర్సరీలను ఎంపిడివో యాకూబ్ నాయక్ మంగళవారం పరిశీలించారు.అనంతర క్రీడా ప్రాంగణం , వివిద అభివృద్ధి పనులను పరిశీలించారు.

# ఇచ్చిన వాగ్దానాలు మరిచిన టిఆర్ఎస్

**కొండమల్లేపల్లి,07,డిసెంబర్,ప్రభాతవార్త:** తెరాస పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కెసిఆర్ యువకులను మోసం చేశారని, ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడంలేదని యూత్ కాంగ్రెస్ నాయకులు రమావత్ సేవ నాయక్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరలుతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని , ఉధ్యమ సమయంలో మన నీళ్లు, నిధులు, నియామకాలు అనిచెప్పి విద్యార్థుల బలిదానాలవల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ విద్యార్థుల భవష్యత్తును మరిచి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువత భవితను నిర్వీర్యం చేశారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ నాలుగు సంవత్సరాల నిరుద్యోగ భృతి ఇవ్వాలని సేవా నాయక్ డిమాండ్ చేశారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ

**మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మాడ్గులపల్లి మండల తహశీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని బుధవారం మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ నమోదు ప్రక్రియ, ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి తప్పులు లేని ఓటర్ జాబితాను సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నటు వంటి భూముల వివరాలు, ధరణి వెబ్‌సైట్ పనితీరు ఆన్‌లైన్‌లో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల తదితర అంశాలను తహశీల్దార్ ఎదుళ్ల అర్చనను అడిగి



# కెసిఆర్ రాజరిక పోకడలపై సంఘటితంగా పోరాడుదాం: జాజుల

మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 7 ప్రభాతవార్త



సిఎం కెసిఆర్ రాజరిక పోకడలపై ఎస్సి,ఎస్టి, బిసిలు ఐక్యమై తిరుగుబాటు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. డిసెంబర్ 2 పాలమూరు నుండి ప్రారంభమైన పోరుయాత్ర బుధవారం మిర్యాలగూడకు చేరుకుంది. సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థి సదస్సులో అయన పాల్గొని మాట్లాడుతూ చదువు సామమాజిక న్యాయం కోసమే బిసి విద్యార్థి యువజన పోరుయాత్ర చేపట్టినట్లు తెలిపారు. స్వరాష్ట్రం వస్తే విద్య, వైద్యం, ఉద్యోగం లభిస్తుందని 1100మంది అత్మబలిదానాలు చేసుకొని సాధించిన తెలంగాణ మందు, డ్రగ్స్, గంజాయి, మాఫియాలకు నిలయంగా మారిందన్నారు. ఊరికో పాఠశాల మండలానికో గురుకులం, నియోజవర్గానికో కళాశాల, జిల్లాకో యూనివర్సిటీ స్థాపించాలిస్సిన సిఎం కెసిఆర్ 100మందితో బెల్టు, వెయ్యి మందికో వైన్స్, 3వేల మందికో బార్ ఏర్పాటు చేసినట్లు అరోపించారు. స్వరాష్ట్రం వచ్చాక వేలాది బడులు, కళాశాలలు మూతవేసి బడుగు బలహీనవర్గాలను విద్యకు దూరం చేసేలా కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఫీజుల నియంత్రణ రిజర్వేషన్‌లు లేకుండా మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డిల చేత విచ్చలవిడిగా దోచిపెడుతున్నారన్నారు. ఎమ్మెల్యే జీతం పెంచిన ప్రభుత్వం విద్యార్థుల హాస్టళ్లకు మెస్‌చార్జీలు పెంచకపోగా వంట సిబ్బందికి 8నెలలుగా జాలివ్వడం లేదన్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా 33 జిల్లాలు 80 నియోజకవర్గాల మీదుగా 42 రోజుల పాటు పోరుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. అణచివేత, బానిస విధానాలతో సాగుతున్న రాజరిక, వారసత్వ పాలనను గద్దెదించేందుకు మేధావులు విద్యావంతులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల వృత్తుల చర్ల శ్రీనివాస్, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్,

## ప్రజాసేవలో ముందుంటా: బాల్తి పద్మ



త్రిపురారం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారంలో రాజకీయాలకతీతంగా పనిచేస్తానని, అందుకు ప్రజలందరు సహకారం కావాలని మర్రిగూడెం సర్పంచ్ బాల్తి పద్మశ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామానికి చెందిన గందె సత్యనారాయణకు రూ.24వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామంలోని యువత గ్రామాభివృద్ధికి పాటుపడాలని, అందులో భాగంగానే గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే నోముల భగత్, ఎంఎల్సి ఎంసి కోటిరెడ్డిల సహకారంతో కృషి చేస్తానన్నారు. గ్రామానికి చెందిన వైద్య విద్యనభ్యసించే వారితో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బాల్తి శ్రీనివాస్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బిట్టు శేఖర్, నాయకులు సత్యం, జానకిరాములు, ముష్టిపల్లి సైదయ్య పాల్గొన్నారు.



## తిప్పనకు అభినందనల వెల్లువ

త్రిపురారం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డికి అభినందనలు వెల్లువెతుతున్నాయి. బుధవారం మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్, పార్టీ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డిల అధ్వర్యంలో అయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వింజం శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, నూకల హన్మంతరెడ్డి పాల్గొన్నారు. దామరచర్ల: మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిని దామరచర్ల టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బైరం గోపి అధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. రఫీ, సైదులు, నాగయ్య, కార్తీక్, క్రాంతిలున్నారు.

## కావేరికి మెరుగైన వైద్యం అందించాలి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కావేరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆకాంక్షించారు. ఆమె నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని ఎన్‌టిఆర్‌నగర్ వద్ద

## ప్రజా సమస్యలపై పోరాడాలి



హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త

రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, అధికార పార్టీ అక్రమాలు ఎత్తి చూపేలా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో నియోజకవర్గ స్థాయి యూత్ విభాగం ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో చురుకైన యువతతో ప్రతి గ్రామానికి కమిటీలు నియమిస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ సభ్యులు విచ్చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, పులి బాలకృష్ణ, కస్తాల రవీందర్, రెడపంగు రాము, శీలం చిరంజీవి, బచ్చల కూరి కృష్ణ, బత్తిని రాంబాబు, శ్రీనివాస్, శ్రీకాంత్, వినయ్, నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

## టిడిపిలోకి శీతల రోషపతి



హుజూర్‌నగర్ డిసెంబర్ 07 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన సిఐటియు మాజీ రాష్ట్ర నాయకులు శీతల రోషపతి బుధవారం హైద్రాబాద్‌లోని ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావూరి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, కాట్రగడ్డ ప్రసూన, మండవ వెంకటేశ్వర్లు, మాలోతు నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు. టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శీతల రోషపతిని నియమిస్తూ బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు బోస్ చేతుల మీదుగా రోషపతి నియామకపత్రం అందజేశారు.

## గుండ్ర జోజిరెడ్డికి నివాళి

**నేరేడుచర్లటౌన్:** గుండ్ర జోజిరెడ్డి 2వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జోజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, రైతు సంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, నాయకులు కుంకు తిరుపతయ్య, ఆనగంటి మీనయ్య, కట్ట మధుబాబు, శ్రీనివాస్, మోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఆత్మ గౌరవ భవనం భూమి పూజకు మహూర్తం ఎప్పుడు..?

చండూరు,07, డిసెంబర్,ప్రభాత వార్త:

5ఎకరాలు పూర్తి వినియోగంతో ఆకాశాన్నితాకే 40అంతస్తుల గౌడుల ఆత్మగౌరవంపై సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ ముద్రడాలని గౌడ సంఘంనాయకులు ఆకాంక్షించారు. విమర్శకుల గుండెపగిలేలా40 అంతస్తుల భవనంతో గౌడుల అడుగుముందుకు పడాలని , ఆర్థిక ప్రగతికి మెట్టు కావాలని అన్నారు. గౌడ ఆత్మగౌరవ భవనం భూమి పూజకు మందే మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతీసుకుని 5 ఎకరాల స్థలంలో 40 అంతస్తుల భవన నిర్మాణానికి పర్మిషన్లు, విధివిధానాలు, భవన నమూనా తయారు చేయించాలని అన్నారు. అదేవిదంగా గ్రామాలలో తెలిసేవిదంగా పోస్టర్లు ముద్రించాలని కోరారు. త్వరలో భూమి పూజ నిర్వహించి చరిత్రలో నిలిచేలా నిర్ణయాత్మక భవన నిర్మాణం చేపట్టాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేస్తున్నామనిగౌడసంఘం నాయకులు అన్నారు.

## మినీ జాబ్‌మేళా

నల్లగొండ కలెక్టరేట్,07,డిసెంబర్,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10గంటలకు జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో ఐటిఐ క్యాంపస్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నల్లగొండజిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్. పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ ఇంటర్ డిగ్రీ చదివిన వారు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో ఐటిఐ క్యాంపస్‌కు హాజరు కావాలని ఆమె అన్నారు.

## 13 నుంచి ఎస్‌ఎఫ్ఐ జాతీయ మహాసభలు

రామన్నపేట, డిసెంబరు7 ప్రభాతవార్త

డిసెంబర్ 13 నుండి 16 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటిలో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ జాతియ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అదక్షుడు మెకల జలందర్ అన్నారు. బుదవారం మహాసభల గోడ పత్రిక ఆవిష్కరించారు. విద్యార్దులు సమస్యలపై నిరంతరం ఉద్యమించే ఎస్ఎఫ్ఐ అద్యయనం-పోరాటం నినాదంతో సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. మోడి సర్కార్ అదికారంలోకి వచ్చాక విద్యలోకి మతోన్మాద భావాలను ప్రేరేపిస్తూ విదేశీ యూనివర్సిటిలను ఆహ్వానిస్తుందన్నారు. నూతన జాతియ విద్యావిధానంతో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000మంది ప్రతినిదులు హాజరై దేశంలో విద్యారంగ పరిస్థితులపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యచరణ రూపొందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు పుట్టల ఉదయ్, దాసు, రాకేశ్, శివ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు అన్నదానం



మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్పదేవాలయంలో ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ మాలదారణ చేసిన భక్తులకు 45 రోజుల పాటు ఉచిత అన్నదానం చేయడం గొప్ప విషయమని, అ దిశగా సేవలు అందిస్తున్న ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థను అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు మల్గం రమేష్, ఇలియాస్‌ఖాన్, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బంటు రమేష్, బాసాని గిరి, వింజం శ్రీధర్, లక్ష్మినారాయణ, చీదెళ్ల శ్రీను, సాధినేని శ్రీనివాస్‌రావు, పత్తిపాటి నవాబ్, జానయ్య , బైరం గోపి, నాగరాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి

మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఎస్‌సి వర్గీకరణ, పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని మాదిగ యూత్ జెఎసి ఈనెల 12, 13 తేదీల్లో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ అధ్యక్షులు పెదమాం వీరస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా పోస్టర్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాజుల లింగంగౌడ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మచ్చ కొండులు, బంటు కవిత, సావిత్రి, మహేష్,

# శతాధిక వృద్ధురాలు చిన్నం సిద్ధమ్మ మృతి

*రాజాపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు డాక్టర్ చిన్నం శ్రీరాములు తల్లి 103 సంవత్సరాలు గల శతాధిక వృద్ధురాలు చిన్నం సిద్ధమ్మ బుధవారం సాయంత్రం మృతి చెందారు .శుక్రవారం రోజు 103 సంవత్సరాలు పూర్తి చేసుకుని 104 సంవత్సరములో అడుగిడుతున్న ఆమెకు ఐదు తరాల వారు ఘనంగా జన్మదిన వేడుకలు చేసేందుకు సిద్ధమయ్యారు. కాగా బుధవారం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై సిద్ధమ్మ మరణించింది. దీంతో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న సిద్ధమ్మకు చెందిన ఐదు తరాల వారందరూ అంత్యక్రియలో పాల్గొని తీవ్ర ఆవేదనకు లోనయ్యారు .100 సంవత్సరాలు దాటిన తనకు మూడు సంవత్సరాలుగా కుటుంబ



సభ్యులందరూ కలిసి ఒక పండుగ లాగా జన్మదిన వేడుకలను జరుపకుంటూ వస్తున్నారు. ఈసారి కూడా అదే తీరులో 9వ, తేదీ శుక్రవారం చేయాలని సంకల్పించి జన్మదిన ఏర్పాట్లలో కుటుంబ సభ్యులు బిజీలో ఉండగా విషాదవార్త అందరిని దుఃఖ సాగరంలో ముంచివేసింది. సిద్ధమ్మ కుమా రుడు శ్రీరాములు, అల్లుడు బలరాం, చిన్నం మార్కండేయులు చిన్నం శ్రీరాములు వంశీయులు ఇతర కుటుంబ సభ్యులు వారి వంశీయులందరూ సేవా కార్యక్రమంలో ఉండడంతో శతాధిక వృద్ధురాలి అంత్యక్రియలో గ్రామమంతా కదిలి వచ్చింది. ఆమెకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను బంధువులను ఓదార్చారు.

# ముున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంపా ్లయీస్ యూనియన్ పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి సలీం, కన్వీనర్ దండెంపల్లి సత్తయ్యలు డిమాండ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అసిస్టెంట్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ఎన్నో ఏళ్ల నుండి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయలేదన్నారు. చేస్తున్న పనికి భద్రత లేదని, కనీస వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న తీర్పును ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్



ఉద్యోగాలతో పాటు స్కీమ్ వర్కర్లకు కూడా 2021లో వేతనాలు పెంచిందని తెలిపారు. 11వ పిఆర్‌సి చైర్మన్ సిఫార్సు చేసి కేటగిరిల వారీగా నిర్ణయించిన వేతనాలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 60 విడుదల చేసి తక్కువ వేతనాలను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. దీంతో సరైన వేతనాలు ఇవ్వకుండా కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కార్మికులపై కౌన్సిలర్ల వేధింపులను అరికట్టాలని, హాజరు పట్టికలో లోపాలను అరికట్టాలని, బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కల రవికుమార్, పేర్ల సంజీవ, పెరిక కృష్ణ, పాలడుగు వెంకటేశం, నాగు కరుణ, చింతకాయల సంతోష్, పెరిక అంజమ్మ, గుండమల్ల శ్రీనివాస్, జీడిమెట్ల నర్సింహ, ఏర్పుల శ్రవణ్‌కుమార్, దాసరపు రమేష్, పందుల లింగయ్య, కత్తుల పద్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై కోటి సంతకాల సేకరణ

*నిడమనూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

నూతన జాతీయ విద్యా విధానం 2020, సిపిఎస్ విధానాలను రద్దు చేయాలని కోరుతూ స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలానికి చేరుకున్న జీపు జాతకు మోడల్ స్కూల్, మైనార్టీ స్కూల్ ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి మాట్లాడుతూ 2004 తరువాత ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యలో శాస్త్రీయత



లేకుండా కాషాయీకరణ చేస్తూ మతత్వంను ప్రేరేపిస్తూ ప్రైవేటీకరణకు దారులు పరుస్తున్న నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం మాట్లాడుతూ పిఎఫ్ఆర్‌డిఎ చట్టం ద్వారా సిపిఎస్ అమలు జరుగుతుందని, ఈ విధానాల్లోకి రాష్ట్రాలకు ఎంట్రీ తప్ప ఎగ్జిట్ లేదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ద్వారా కేంద్రం రాష్ట్రాల హక్కులను హరిస్తూ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బ తీస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న, జిల్లా క్రీడా కమిటీ కన్వీనర్ బి. సురేందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు ఆర్. సుశీల, సీనియర్ నాయకులు ఉపేందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమర్రాజు సైదులు, ఎల్. అంజయ్య, అశ్విని కుమార్, రాంబాబు, జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

*రాజపేట డిసెంబర్ 7 ప్రభాతవార్త*



రాజాపేట లో ఎర్రగోకుల గౌరమ్మ మరణించగ గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారుఈ కార్యక్రమంలో ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, సంధిల భాస్కర్ గౌడ్, సట్టుతిరుమలేష్, ఎర్రగోకుల జస్వంత్, ఎర్రగోకుల చంద్రయ్య, కాకల ఉపేందర్, గుర్రం బాబు, ఎర్ర గోకుల రాజు, గుమ్మడి మల్లయ్య, ఎర్ర గోకుల నాగార్జున, కాకల రామచందర్, ఎర్ర గోకుల రంజిత్, గౌత లక్ష్మణ్ ,కొత్త కనకయ్య పాల్గొన్నారు.

# అంతర విశ్వవిద్యాలయ కబడ్డి పోటీల్లో విజేతగా నిలిచిన ఎంజి వర్సిటీ జట్టు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

కర్నాటక రాష్ట్రంలోని కువెంపు విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న దక్షిణ ప్రాతీయ అంతర విశ్వవిద్యాలయ కబడ్డి పోటీల్లో నల్లగొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ జట్టు విజేతగా నిలిచినట్లు వర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోచ్ శివప్రసాద్ సారథ్యంలోని కూవెంపులో పాల్గొన్న జట్టు విజయం సాధించడం నట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



# పశువులకు టీకాలు వేయించాలి : డాక్టర్ అర్జున్

*అర్వపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*



పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ అర్జున్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని నాణ్యతండలో పశువులకు ముద్ద వాపు రోగం నివారణ టీకాలు వేశారు. పశువులలో పశువుల వచ్చే ఈ రోగాన్ని గుర్తించి తప్పనిసరిగా టీకాలు వేయించాలని పేర్కొన్నారు. గ్రామంలో 60 పశువులకు టీకాలు వేశామన్నారు. సర్పంచ్ మాణిక్యం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

*చింతలపాలెం డిసెంబర్ 07 ప్రభాతవార్త*



ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము శ్రీను అన్నారు. బుధవారం మండలపరిధిలోని కిష్టాపురం ఎంపి యుపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషాలలో అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించి ప్రధానోపాధ్యాయులు సమావేశంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు.విద్య ఎంతో ప్రాముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, శ్రీనివాసరావు, రవికుమార్, సుగుణ, వీరభద్రయ్య, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# సభ్యత్వం కొరకు తాటిచెట్టు ఎక్కిస్తున్న అప్కారి యస్ఐ

*ఆత్మకూరు (యస్ ), డిసెంబర్ 7, ప్రభాతవార్త*



మండల పరిధిలోని నసీంపేట గ్రామంలో సభ్యత్వం కొరకు 18 సంవత్సరాల నిండి దరఖాస్తు చేసుకున్న గీతా కార్మికులను బుధవారం ఆప్కారి ఎస్సై కుమారస్వామి తాటిచెట్టు ఎక్కించి అర్హులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ,హెడ్ కానిస్టేబుల్ నజీర్, ఘపూర్ , కానిస్టేబుల్ నర్మదా, రవీందర్, ముస్తాదారి మూల యల్లయ్య, ఉపాధ్యక్షులు శీలం వెంకన్న, ప్రధాన కార్యదర్శి కాంపాటి సైదులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ సాయం

*రాజపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త*



ఇటీవల బొందుగుల గ్రామంలో గోల్లురి వాణి అనారోగ్యంతో మరణించగా . కుటుంబానికి బిర్లా ఫౌండేషన్ సహకారంతో 50 కిలోల సన్న బియ్యము బుధవారం బొందుగుల కాంగ్రెస్ పార్టీ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ గ్రామ 9 వార్డు సభ్యులు గొల్లురి శ్రీకాంత్, మాపు భాస్కర్, మర్ల సిద్దేశ్వేర్, పుట్ట శేఖర్, యూత్ ఉపాధ్యక్షుడు విజయ్, సోసెల్ మీడియా కన్వేనర్ ప్రవణ్, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయం: డి.ఎస్.పి నాగభూషణం

*సూర్యాపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయమని సూర్యాపేట డిఎస్పి నాగభూషణం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని కళాశాల వైస్ చైర్మన్ కే.రాజేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాలకు ఏదో ఒక రూపంలో సహాయం చేస్తున్న పూర్వ విద్యార్థుల సంఘాన్ని అభినందించారు. నేడు కళాశాలలో చదువు పూర్తి అయిన అనంతరం అట్టి కళాశాలను మర్చిపోతున్న నేటి తరానికి పూర్వ విద్యార్థుల సంఘం ఆదర్శమని కొనియాడారు. కేవలం పది రూపాయల తో భోజనాన్ని అందిస్తున్నారని విద్యార్థులు భోజన పథకాన్ని



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు తమ చదువును పూర్తిచేసుకుని వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేసి కళాశాలకు వెన్నుముకగా నిలుస్తున్నారని తెలిపారు. విద్యార్థులు నైతిక విలువలు సేవా భావన సంస్కారం లాంటి సద్గుణాలను అలవర్చుకోవాలని అవి మంచి సమాజ నిర్మాణానికి పునాది లాంటివని పేర్కొన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నాన్ని ఎవరు వృధా చేయకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం దాతలై నటువంటి లక్ష్య, ఆది, చిరు వెళ్ళ గిరిబాబు ,పూర్వ విద్యార్థుల సంఘం వైస్ చైర్మన్ పటేల్ నరసింహారెడ్డి, జార్జి గౌడ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్. వి. వెంకటేశులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్ ,ఎన్. సి. సి. కోఆర్డినేటర్ వడ్డానం శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కవిత అధ్యాపక సిబ్బంది ఎన్ . సి. సి. కేడెట్స్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పదును పెట్టి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

**రాష్ట్రస్థాయిలో సూర్యాపేట జిల్లా సత్తాను చాటాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణ**

**పేటలో ముగిసిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు**



*సూర్యాపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త*

ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానికి పదును పెట్టి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏవిఎం పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో తమ పిల్లల్లో తల్లిదండ్రులు చూడలేని ప్రతిభను ఉపాధ్యాయులు చూసి వారిలోనే నైపుణ్యాన్ని పెంపొందించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. ఈ ప్రదర్శనలో బహుమతులు పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ప్రదర్శనలో సూర్యాపేట జిల్లా సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా విద్యాపరంగా ముందుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ అభివృద్ధికి పాటు పడుతున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో సూర్యాపేట మందంజలో ఉందని దేశంలో ఎవరు చేయని విధంగా పనికిరాని చెత్త నుంచి ఎరువు ప్లాస్టిక్ నుంచి ఇటుకలు టైల్స్ తయారు చేసే విక్రయిస్తూ మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ సింగిల్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో 518 ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులను, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీలను ఆమె అభినందించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. గత మూడు రోజులుగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు దాతలుగా వ్యవహరించిన ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, జయ వేణుగోపాల్, బెల్లంకొండ రామ్మూర్తి, గొప్పగాని గిరి, ముప్పారపు నరేందర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ జెడ్పి సీఈవో సురేష్ డిఇఓ అశోక్ ఎడి శైలజ సైన్స్ ఎగ్జిబిషన్ కన్వీనర్ శత్రు నాయక్ కో కన్వీనర్లు ఎన్ రవి గోపాల్ రావు సలీం షరీఫ్ పలు ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# భీమిరెడ్డి నరసింహారెడ్డి శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**వరికుప్పల వెంకన్న పిలుపు**

*సూర్యాపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*

ఎంసిపిఐయు జిల్లా కమిటీ సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మోరపాక ఉగ్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఎం సిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ శతజయంతి వార్షికోత్సవాల సభను జనవరి 9వ తారీఖున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాద్ మహానగరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామనితెలిపారు. ఈ సభకు ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్, ఓంకార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వారితోపాటు కవులు కళాకారులు మేధావులు అనుచరులు సహచరులు హాజరవుతున్నారని తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు వారి పేరు మాసిపోకుండా వారి యొక్క శత జయంతి వార్షికోత్సవ సభలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. మూడుసార్లు ఎంపీగా



రెండుసార్లు ఎమ్మెల్యేగా 25 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించారని శ్రీరాంసాగర్ కాలువను సాధించిన గొప్ప మహానుభావుడు తెలిపారు. పార్లమెంటులో తన కంచు కంఠాన్ని వినిపించి రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించిన వీర యోధుడు భీమిరెడ్డి అని అన్నారు. ఈ సమావేశంలో ఎం సి పి యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న జిల్లా నాయకులు ఏశబోయిన సుధీర్ బచ్చు కోటయ్య నలుగురి రమేష్ వేముల పెద్ద నరసయ్య లింగంపల్లి రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి, ఎమ్మెల్యేకు వినతిపత్రం

*అర్వపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు ఉద్యోగులు బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లకు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి శాఖ, ఉపాధి హామీ, ఇంద్రప్రభ,ఇంద్రజల ప్రభ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బి సురేందర్ రెడ్డి, నాగమణి, కెవి సురేష్, రామ నరేష్ బిక్షం,వెంకట్ లు ఉన్నారు.



# నర్సరీలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- జెడ్పీ సీఈవో సురేష్**



*మోతె, డిసెంబర్ 7, ప్రభాతవార్త*

నర్సరీలో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జడ్పీ సీఈవో సురేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామం లో నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మొక్కలకు నీరు పెడుతూ సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. చనిపోయిన మొక్క స్థానంలో మరో కొత్త మొక్కను పెంచాలన్నారు. అలాగే బెడ్లు ఖాళీ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు సంబంధిత వివరాలను యాప్ లో నమోదు చేయాలని సూచించారు. మొక్కల పెంపకంపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం వైకుంఠధామం, సిసి రోడ్లు, సైడు కాలువలు వివిధ అభివృద్ధి పనులపై పల్లె ప్రగతిలో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి నాగర్జున, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఎంపీ ఓ హరి సింగ్ నాయక్, కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ చేస్తాం

*తుంగతుర్తి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*



క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలలో ఉన్న పేద క్రైస్తవులను గుర్తించి క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా దుస్తులు పంపించేనున్నట్లు తెలిపారు అంతేగాక ప్రభుత్వ తరఫున ప్రేమ విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దారులు పాస్టర్లు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి చౌరస్తాలో కొనసాగుతున్న జేఏసీ దీక్ష

*రాజపేట డిసెంబర్ 7 ప్రభాతవార్త*



రాజపేట, మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యంమేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు బుధవారం 120 వ, రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షనీ లో కొన సాగుతున్న రిలే నిరాహారదీక్ష లో బేగంపేట గ్రామనివాసులు సుధగని వెంకటేశం పాల్గొన్నారు. చల్లురు చిన్నపోచయ్య, కలకుంట్ల కొమురయ్య, ఏదునూరి ప్రభాకర్, మారబోయిన సోమయ్యా, లెల్లపాటినర్సిరెడ్డి ఎలగందుల శ్రీనువస్, బత్తినిస్వామి బొమ్మనరేశ్, బండరీరాజు కుందన పల్లిరాజు కటకం నగేష్, కటకం గణేష్, తుంగరాములు ఉచెంత్తలరాములు సిసశ్రీపతిగౌడ్, బొద్దులవెంకటేశం, ఆడెపుశ్రీశేలం, పాముసత్తయ్య, బత్తేనీ సత్తయ్య, కొన్నేపోచయ్య, వడ్లకొండ మధు, వడ్లకొండ కొమురయ్య మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# రూ.1.5కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రి అంతా కలిగి తిరిగి అక్కడ వున్న సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దబడ్డాయన్నారు. అదేవిధంగా కట్టంగూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని రూ. 1.5కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరామ్,మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నరసింహ,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, ఎంపిడిఓ ఫోరెళ్ళ సునీత, ఎంపిటిసిల గౌరవ అధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి,ఎంపిటిసిలు బీరెల్లి రాజ్యాలక్ష్మిప్రసాద్, మల్లేబోయిన శ్రీలతకృష్ణ , సర్పంచి దాసరి సంజయ్,బోడ సరిత యాదగిరి,ఉప సర్పంచ్ అంతటీ శీనువాస్, మాజీ ఎంపిటిసి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది మల్లేష్,మండల నాయకులు ,మల్లేబోయిన శ్రీనివాస్,గాదపాక కన్నయ్య,ఉపేందర్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని ప్రచార జాత

మర్రిగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం 2020, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవార ం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార జాతకు మండల కమిటీ స్వాగతం పలికింది. అనంతరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నూతన జాతీయ విద్యా విధానం 2020, సిపిఎస్ రద్దు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, కాశిరెడ్డి కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ 3-18 సంవత్సరాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలని పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పరమేశ్వరి, వెంకటేశ్వర్లు, కోశాధికారి యాదయ్య, శ్రీనయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివ స్వరూపరాణి, ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, శ్రీను, అభిలాష్, విజ యలక్ష్మి, మీనాకుమారి, ప్రియ దర్శిని, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సతీష్‌రాజు, విజయకుమార్, నస్రీన్, ఆడిట్ కమిటీ సభ్యులు పగిల్ల సైదులు, నాంపల్లి సైదులు పాల్గొన్నారు.

# 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత - ఇరువురిపై కేసు నమోదు

చింతపల్లి డిసెంబర్ 07 ప్రభాతవార్త



చింతపల్లి మండలకేంద్రం నుండి మాడ్గుల మండలం కల్వకుర్తి వైపు టిఎస్ 31టి 7280 నెంబర్ గల బొలేరోవాహనంలో ఉమంతాలపల్లి గ్రామానికి చెందిన మస్నా విజయ్, రంగారెడ్డి జిల్లా చారగుండ్ల మండలం జూపల్లి గ్రామానికి చెందిన మందాల ఆంజనేయులు ఇరువురు కలిసి చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పిడిఎస్‌రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి బొలేరో వాహనంలో తరలి స్తుండగా ఉమంతాలపల్లి గ్రామం సమీపంలో వాహనాన్ని తనిఖీ చేయగా 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే పోలీసులు ఇరువురు వ్యక్తులను రేషన్ బియ్యం గురించి ప్రశ్నించడంతో నీళ్ల నమలుతుండటంతో వాహనాన్నిస్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చింతపల్లి ఎస్ఐ రమేష్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# సిపిఎస్ రద్దుకై జీపుజాత

కట్టంగూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఉపాధ్యాయ,ఉద్యోగులకు గుదిబండగా మారిన సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌టిఎఫ్ఐ,టిఎస్‌యుటిఎఫ్ ఉమ్మడిగా చేపట్టిన జీపుజాత మంగళవారం మండలానికి చేరింది. ఈ సందర్భంగా జీపుజాతకు టిఎస్‌యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాతపెన్షన్‌ను అమలుపరచాలని, అదేవిధంగా ఎన్ఈపిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు ఎడ్ల సైదులు, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నర్రా సరళ, జిల్లా కార్యదర్శిలు గేరా నర్సింహ, అరుణ, మండలశాఖ ప్రధాన కార్యదర్శి దేశపాక కృష్ణ, సైదులు, బుర్హానొద్దీన్, సఫియా తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు 100 కోట్లు మంజూరి పట్ల హర్షం

యాదగిరిగుట్ట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

కొండగట్టు ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ 100 కోట్లు రూపాయలు మంజూరి ప్రకటించడం పట్ల రాష్ట్ర దేవాలయాల జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం ప్రకటించారు.

# మండలపార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్‌కు పితృవియోగం

కట్టంగూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త





మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, అయిటిపాముల మాజీ సర్పంచి పెద్ది సుక్కయ్యగౌడ్ తండ్రి పెద్ది సత్తయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, డిసిసి కార్యదర్శి మాద లింగస్వామి, పెద్ది బాలనర్సింహగౌడ్, వల్లపు శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించి సుక్కయ్యగౌడ్‌ను, కుటుంసభ్యులను ఓదార్చారు.

# అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా ఆకస్మీక తనిఖీ

కట్టంగూర్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా బుధవారం మండలంలో ఆకస్మీకంగా పర్యటించారు. ఈసందర్భంగా మండలంలోని అయిటిపాముల గ్రామ పంచాయతీలో కంపోస్ట్ షెడ్ నిర్వహనను పరిశీలించి సూచనలు పలు జారీ చేశారు. రోజూ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరించి, కంపోస్ట్ తయారు చేయడం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం సృష్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెళ్ల సునీత, ఎంపీవో మహ్మద్ అథర్ పర్వేజ్, ఎంపిఓ కడెం రామ్మోహన్, ఉప సర్పంచి ముత్యాల లింగంయాదవ్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎన్‌జి కళాశాల విద్యార్థుల ఎంపిక

నల్లగొండ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మిర్యాలగూడలోని ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలకు స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన వారిలో శివప్రసాద్, సాయిరాం, గణపతి, సాయిప్రణయ్, సిద్దిక్, ఆలీ, వంశీకృష్ణలు ఈ నెల 25, 26 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎలైట్ మెన్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కదారి మల్లేష్, సీఓఈ నాగరాజు, డాక్టర్ కృష్ణ కౌండిన్య, సూపరింటెండెంట్ కోటేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మర్రిగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోఎని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన మునగాల సరోజినిదేవి మృతి చెందడంతో బుధవారం తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాబివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# రేషన్ అక్రమార్కులకు ఇక జైలే

డిండి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



బియ్యం దందా చేస్తే ఇక మీదట జైలు ఖాయమని పౌర సరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం ఆయన డిండి పోలీస స్టేషన్‌లో మాట్లాడుతూ దేవర కొండ పరిసర ప్రాంతాల్లో జనం వద్ద అధిక ధరకు కొన్న రేషన్ ను..బియ్యం దొంగలు డిండి,చారగొండల మీదుగా పొరుగు జిల్లాలకు తరలిస్తున్నారన్న విషయం స్పష్టం అవుతోంద్నారు. డిండి పరిధిలోనే ఒకే వారం వ్యవధిలో అధిక మొత్తంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతూ పట్టుబడటం జరిగిందని వివరించారు. రేషన్ మాఫియాతో కొందరు డీలర్లు కూడా కుమ్మక్కు అవుతున్నారన్న ఆరోపణలకు అధిక మొత్తంలో పట్టుబడుతున్న రేషన్ తేట తెల్లం చేస్తోందన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*చిట్యాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

పట్టణంలో ఈ నెల 11, 12 తేదీలలో జరిగే సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభను వివిధ కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని కనకదుర్గ కూడలిలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని వారు సిపిఎం, సిఐటియు నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో జరగనున్న కార్మిక పోరాటాలను, భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమెమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సిఐటియు నాయకులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, జొర్రీగల వెంకన్న, సిఐటియు నాయకులు కడగంచి నర్సింహ, నాగయ్య, ప్రతాప్‌రెడ్డి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*చిట్యాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

పట్టణంలో ఈ నెల 11, 12 తేదీలలో జరిగే సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభను వివిధ కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని కనకదుర్గ కూడలిలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని వారు సిపిఎం, సిఐటియు నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో జరగనున్న కార్మిక పోరాటాలను, భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమెమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సిఐటియు నాయకులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ





కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, జొర్రీగల వెంకన్న, సిఐటియు నాయకులు కడగంచి నర్సింహ, నాగయ్య, ప్రతాప్‌రెడ్డి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# కొత్త ఓటర్ నమోదుకు నేడు తుది గడువు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు హక్కు. రాష్ట్ర, దేశ భవిష్యత్‌ను నిర్మాణం చేయడానికి ఓటు హక్కే ప్రధాన ఆయుధం. సమర్ధవంతమైన పాలనను పొందే హక్కు ఓటర్లదే. దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే ఖచ్చితంగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సిందే. నూతన ఓటర్ నమోదుకు రాష్ట్ర ఎన్నికల సంఘం 2023, జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేందుకు గడువు ముగుస్తుండడంతో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇప్పటి వరకు మండలంలో 540 మంది ధరఖాస్తులు



చేసుకున్నారు. జాబితా నుండి పేర్లు తొలగించడానికి 541, మార్పులు, చేర్పులు చేసుకోవడానికి 10 ధరఖాస్తులు వచ్చాయి. అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌వోలు అందుబాటులో ఉండి సేవలందించారు. ఓటర్ కార్డులకు ఆధార్‌ను అనుసంధానం కూడా పూర్తి స్థాయిలో కాలేదు. ఈ ధరఖాస్తులను డిసెంబర్ 20 వరకు పరిశీలిస్తారు.

# సీఎం సహాయనిధితో నిరుపేదలకు బాసట

*చిట్యాల రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

ఆపద కాలంలో నిరుపేదలకు బాసటగా నిలిచేందుకు సిఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన మెట్టు యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరింది. చికిత్స ఖర్చుల కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల విలువైన ఎల్‌వోసి పత్రాన్ని మంజూరు చేయించారు. ఈ మంజూరైన ఎల్‌వోసి పత్రాన్ని బుధవారం భాదిత కుటుంబ సభ్యులకు నార్కెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రతి ఒక్కరు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీసం బాబు, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, మర్రి జలంధర్‌రెడ్డి, బండారు ప్రభాకర్‌రెడ్డి, మెట్టు కిరణ్, కొమురెల్లి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా మెమొంటోను అందుకున్న మక్బూల్ అహ్మద్

*నల్లగొండ,కలెక్టరేట్,07,ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి మక్బూల్ అహ్మద్ రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతులమీదుగా రాజ్‌భవన్‌లో మంగళవారంమెమొంటోను స్వీకరించారు.గత సంవత్సరం 2021 లో ఉమ్మడి నల్లగొడ జిల్లా నుండి డిసెంబర్7న సాయుధ దళాల ఫ్లాగ్‌డే సందర్భంగా సైనికుల సంక్షేమం కోసం అత్యధికంగా ఫ్లాగ్‌డే ఫండ్ సేకరించి నల్లగొండ జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు గాను రాష్ట్ర గవర్నర్ అభినందిస్తూ మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది శివకుమార్,అంజద్,షరీఫ్,నరసింహస్వామి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మక్బూల్ అహ్మద్‌ను పలువురు అధికారులు అభినందించారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



*వలిగొండ, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

మండలంలోని జంగారెడ్డిపల్లికి చెందిన పి.రమారెడ్డి అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి సహకారంతో మంజూరి అయిన రూ.15 వేల చెక్కును బుధవారం బాధితురాలికి జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో చిలుముల మల్లారెడ్డి, వనం నరేందర్, వాకిటి దీక్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవంలో నేషనల్‌కు సెలక్టయిన నిఖిత

*కేతేపల్లి,07, డిసెంబర్,ప్రభాతవార్త:*



రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో కేతేపల్లి మండలంలోని కెజిబివిలో 9వ తరగతి చదువుతున్న ఎం. నిఖిత మొదటి స్థానం సాధించి,జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీల ఎంపిక అయ్యింది.ఈ సందర్భంగా నిఖితను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# సంతకాల సేకరణ

*కొండమల్లేపల్లి,07,ప్రభాతవార్త:*



ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రభుత్వ ం ప్రవేశపెట్టిన జాతీయ పెన్షన్ విధానం ఉద్యోగలకు , ఉపాధ్యాయులకు శాపంగా మారిందని ,వెంటనే రద్దు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గానిమల్ల శ్రీరాములు పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని , సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్‌లతో నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2020 జాతీయ విద్యావిధానం,విద్యవికేంద్రీకరణ కాషాయకరణపెంచి పోషించేదిగా ఉందని అన్నారు.సిఫ్ ఆర్‌డిఏ చట్టాన్ని ఉపసంహరించుకుని జాతీయ పెన్షన్ స్కీంరద్దు చేసి పెన్షన్ పథకం పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమాళ్ల వెంకటేశం,జిల్లా కార్యదర్శి రమాదేవి,వెంకన్న, సంజీవకుమార్,ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారులకు ప్రోత్సాహం



*నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

ఇటీవలి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైన మండలానికి చెందిన గుండెబోయిన సాయితేజ యాదవ్, అమరోజు సాయి గణేష్‌లకు ప్రోత్సాహకంగా నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య 25000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారిని అభినందించారు.తెలంగాణ తరఫున బాగా అడి జట్టును గెలిపించాలని అన్నారు.అభినందించిన వారిలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం మూల సుదీర్-డాన్స్వేతా ప్రియాంక దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉప్పు ఆంజనేయులు, జెల్లా మురళి, ఉప్పుగుల నాగరాజు, కంచరకుంట్ల వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోరెం వెంకటరెడ్డి, బోరెం రాజశేఖర్, గంట నాగరాజు, లోడె మల్లేశం, బొబ్బిళ్ల సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శ్రీశైలం, సుక్క సుదర్శన్, మారుపాక భాస్కర్, కొక్కు సైదులు తదితరులున్నారు.

**బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుదవారం 26వ రోజు కడెం వెంకటేశం-రేణుకల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహ, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, జోర్స నాగేష్, దేశగోని రాజు, ఐతగోని శ్రీను, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.



# మైసమ్మ ఆలయంలో కిరాణ షాపుకు వేలం పాట

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయంలో బుధవారం కిరాణం, జనరల్ స్టోర్ నిర్వహించుకునేందుకు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా చెర్వుగట్టుకు చెందిన పి.రాజశేఖర్ రూ.8.50 లక్షలకు వేలం పాట వేసి షాపులను సొంతం చేసుకున్నట్లు ఆలయ ఇఒ చిట్టేడి వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిశీలకురాలు బి.సుమతి, ఆలయ కమిటీ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సభ్యులు సుంకరి రమేష్, బండారు పొన్నయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులున్నారు.

# మార్వాడీల జూవెల్లరీ షాపులను అనుమతించొద్దు : స్వర్ణకార సంఘం

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మార్వాడీలు నిర్వహిస్తున్న ఫాన్ బ్రోకర్ షాపులను జూవెల్లరీ షాపులుగా మార్చడం మూలంగా స్వర్ణకార వృత్తిదారులు తీవ్రంగా దెబ్బతింటున్నారని, చౌటుప్పల్‌లో మార్వాడీల జ్యూవెల్లరీ షాపులకు అనుమతులు ఇవ్వవద్దని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ సమీప గ్రామాల్లో సుమారు 500 మంది కుటుంబాలు స్వర్ణకారులు జ్యువెల్లరీ షాపుల నిర్వాహణతో జీవనం సాగించేవారని, మార్వాడీల రాకతో తమ షాపుల నిర్వాహణ కష్టంగా మారిందన్నారు. దీంతో ఇటీవల ఐదుగురు స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మార్వాడీలను అరికట్టకపోతే మరిన్ని పెరిగే ప్రమాదం ఉందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు కందుకూరి కిషోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రావణ్‌కుమార్, చొల్లేటి లక్ష్మీనారాయణ, కొండోజు సంతోష్‌కుమార్, దాసోజు సంపూర్ణచారి, కూరేళ్ల బ్రహ్మాచారి, దాసోజు వెంకటాచారి, పన్నాజు గోవర్ధన్, కూరేళ్ల రామాచారి, భిక్షమాచారి, పాండురంగాచారి, నాగేష్, చొల్లేటి ప్రదీప్, కూరేళ్ల పాండు, ముమ్మడి శ్రీను, ముమ్మడి శ్రీను, బగవంతచారి, మల్లికార్జునచారి, డి.రాము, జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండాకు చెందిన కేలోజు లాలు(60) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఆ కుటుంబానికి రాచకొండ మాజీ సర్పంచు కాట్రోతు సాగర్ సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సహాయంను మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము, నరేష్, సురేష్ తదితరులున్నారు.

# చలమల్లను కలిసిన కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గుడూరు వెంకటరెడ్డి, ఉప సర్పంచ రాచకొండ లింగస్వామి, సుర్కంటి యాదిరెడ్డి, బాలగోని పద్మయ్య, మర్ల లక్ష్మయ్య, గుత్తా నరసింహ, బాలగోని దుర్గయ్య, కళ్లెం జంగారెడ్డి, కోడూరి నరసింహ, కందాల ఎల్లయ్య, రాచకొండ జంగయ్య, బాలగోని రాజు, కళ్లెం కొండల్‌రెడ్డి, బక్క వంశీరెడ్డి, ఎండి.తోఫిక్ తదితరులున్నారు.



# పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 07:

హాలియా మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన జర్నలిస్ట్ అవుల నరేందర్ బుధవారం అనారోగ్య కారణంగా మృతి చెందడంతో ఎమ్మెల్యే నోముల భగత్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పీటీ రాంబాబు, చాపల వెంకన్న, అవుల సైదులు తదితరులు ఉన్నారు.

నివాళులర్పించిన కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్: బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన అవుల నరేందర్ పార్థివ దేహానికి హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మజహర్ మొయినుద్దీన్, నకిరేకంటి సైదులుమాదిగ, సోమయ్య, యాకోబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ షాపు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ గ్రామానికి రేషన్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కొర్రతండాకు మంజూరు అయిన రేషన్ షాపును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచులు లచ్చిరాం నాయక్, జైపాల్‌రెడ్డి, పాపయ్య, ఎంపిటిసిలు విజయ దశరథ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు గఫూర్, మన్నె ఇంద్రసేనారెడ్డి, పాశం ఉపేందర్‌రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, సైదులు తదితరులున్నారు.



## విద్యార్థులు లక్ష్యం ఎంచుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 07:

ప్రతి విద్యార్థి.లక్ష్యం ఎంచుకోవాలని తదనుగుణంగా ముందుకు సాగాలని ఇన్‌ప్యాక్ట్ మోటివేషనల్ స్పీకర్ నూనె సుదర్శన్ అన్నారు. బుధవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థులకు మోటివేషన్ ప్రేరణ క్లాసులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం ఎలా ఏర్పాటు చేసుకోవాలి, ఎంత సమయపాలన పాటించాలి, ఏవిధంగా చదవాలి, ఎలా గుర్తుకుపెట్టుకోవాలే అనే అంశాలపై విద్యార్థుల్లో ప్రేరణ కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ప్రణాళికబద్ధంగా చదువుతూ పట్టుదలతో కృషి చేయాలని వివరించారు. విద్యార్థులను ఉత్సాహపరుస్తూ వివిధ అంశాలను వివరించారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్, ప్రశాంత్, పద్మావతి, చంద్రయ్య, షరీఫ్ పాల్గొన్నారు.



# అడపిల్లలకు అపురూప కానుక కళ్యాణలక్ష్మి,షాదిముబారక్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 07:*

పేదింటి అడపిల్లలకు సీఎంకేసీఆర్ అందిస్తున్న అపురూప కానుక కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దవూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, 16 మందికి సీఎంఅర్ఎఫ్, గుర్రంపోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఅర్ఎఫఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏర్ష్టంలో లేని విధంగా ఒక్క తెలంగాణ ర్ష్టంలోనే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెకునఒకకలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఅర్దే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్రెడ్డి, రవినాయక్, బషీర్, వజ్జ



ధనుంజయ్, సుజాతపాండు, శ్రీను, అంజనేయులు, కృష్ణా, శంకర్, చిన్నా, హైమావతి, రమావత్ రాజేష్, మల్లీఖార్జున్, శివాజీ, రావులపాటి ఎల్లయ్య, ఎన్నమల్ల సత్యం, మెరుగు రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమూందని టిఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలో టిఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఈ నెల 19న ఢిల్లీలో తలపెట్టిన ఛలో ఢిల్లీ మాదిగల లొల్లి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి నేటి వరకు మాదిగల సమస్యలు పరిష్కరించకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినా కూడా కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 19న ఢిల్లీలో జరగబోవు కార్యక్రమానికి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి శ్రీను, కలకొండ ఆదినారాయణ, శ్రీను, నాగరాజు, తాళ్లపాక మధు, నారకట్ల ప్రసాద్, ఏసు, వెంకటేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ కంపెనీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

*పాలకవీడు, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మహంకాళిగూడెం గ్రామంలో డెక్కన్ సిమెంట్స్ పరి శ్రమ ఆధ్వర్యంలో బుధవారం సుమారు రూ. 16 లక్షల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రం మరమ్మత్తులు, నిరుపేదలకు మరుగుదొడ్ల నిర్మాణ పనులను సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సిజిఎం నాగమల్లేశ ్వరరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దర్గారావు, పిఎసిఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ, జడ్పీటీసి మాలోతు బుజ్జి మోతీలాల్, ఎంపిపి భూక్యా గోపాల్, సర్పంచ్ శ్వేతా విజయ్, ఎంపిటిసి రమావత్ కవిత నేమానాయక్, ఉపసర్పంచ్ శోభారాణి, సివిల్ మేనేజర్ పిడమర్తి ప్రేమ్కుమార్, గారపాటి మరియదాసు, బ్రహ్మాచారి, వార్డు సభ్యులు, కత్తి దానయ్య, ఇంద్రపల్లి



మరియమ్మ, మెగావత్ పార్వతి, చిట్టిప్రోలు నారాయణ, అన్నపూర్ణ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారుల సంక్షేమానికి కృషి చేయాలి

*పాలకవీడు, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

చిన్నారుల సంక్షేమానికి అందరూ కృషి చేయాలని జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు గుగులోతు మోహన్రావు, లలితలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ను వారు సందర్శించి చిన్న పిల్లల కేసులను గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని శూన్యపహాడ్, మీగడంపాడు తండాలోని పిల్లల గృహాలను సందర్శించి 18 సంవత్సరాలలోపు పిల్లల యోగక్షేమాలను, వారి జీవనశైలి, చదువుపై శ్రద్ధ పై వాకబు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ కలిగి ఉండేలా ఎలాంటి చెడు అలవాట్లకు పోకుండా తల్లిదండ్రులు, పెద్దలు కూడా జాగ్రత్తగా పరిశీలించి ఎప్పటికప్పుడు శ్రద్ధ చూపాలన్నారు. వృత్తి విద్య, కంప్యూటర్ కోర్సులలో శిక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, సిబ్బంది ప్రేమ్కుమార్, భూక్యా పాండు, సైదా, కమల, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ముత్తవరపు హరిప్రసాద్ మృతి భాదాకరం

*కోదాడ రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు సోదరుడు హరిప్రసాద్ మృతి భాదాకరమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్రావులు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎఆర్ ఎఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి కుటుంబ సభ్యులు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిప్రసాద్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. తాము మంచి మిత్రుడిని కోల్పోయామని వారి హఠాన్మరణం తమకు ఎంతో భాద కలిగించిందన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యకత ం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, కన్మంతరెడ్డి శశిధర్రెడ్డి, ఎర్నేని వెంకటరత్నంబాబు, పార సీతయ్య, రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, గుండపునేని నాగేశ్వరరావు, నయీం, పోటు రంగారావు, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.



## సీపీఎస్, జాతీయ విద్యా విధానం రద్దు కోసం కోటి సంతకాల సేకరణ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 07:*



ఎస్టీఎఫ్ఐ , టీఎస్యూటీఎఫ్ అద్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని జిల్లా కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ, ప్రచార జీపు జాత బుధవారం అనుముల మండలం చేరుకుంది. ఈసందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులను పోరాటంలోకి అహ్వానిస్తూ సంతకాల సేకరణ నిర్వహించి, ప్రచార జాత నిర్వహించారు. ఎన్ఈపీ 2020ని రద్దు చేసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, రమాదేవి, నలపరాజు వెంకన్న, మన్నెం వెంకటేశ్వర్లు, చింతపల్లి రవీందర్, చెన్ను వెంకట్రెడ్డి, సునీత, వెంకట్రాంరెడ్డి, చారి, అంజయ్య, చంద్రయ్య, షరీఫ్, భాస్కర్, నాగేశ్వర్, ఫిరోజ్సైదా, అక్కయ్యబాబు, అస్మా, కల్పలత, శకుంతల, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 07:*



నాటూసరా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హాలియా ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వారు విడుదల చేసిన ఒక ప్రకటనలో నాటుసారాయి నియంత్రనకు కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాదికారులు ఉత్తర్వులు జారీ చేశారని తదునుగుణంగా ఎట్టి వారైౖనా నాటుసారా తయారు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమలగిరి(సాగర్) మండలం జువ్విచెట్టుండాకు చెందిన సబావత్ రాంకోటి గత జులైలో నాటుసారా తయారీపై బైండోవర్ చేశామని మళ్లీ నవంబర్లో విక్రయిస్తూ పట్టుబడడంతో కేసు నమోదు చేయగా బైండోవర్ నిబంధనలను ఉల్లగించినందుకు లక్ష రూపాయలు చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేసినా చెల్లించకపోవడంతో ఒక సంవత్సరం కాలం పాటు జైలు శిక్ష విధించడంతో సదరు వ్యక్తిని జిల్లా కారాగారం నందు అప్పగించినట్లు తెలిపారు. పకాష్రెడ్డి, అక్షపతి, షాకీర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



*నడిగూడెం, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్, మొబైల్ వినియోగం తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో ఎస్ఐ విద్యార్థులకు వివరించారు. సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో సైబర్నేరాలుఅధికమవుతున్నందున ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, మీరా, మోతీలాల్, ఉమావతి, ప్రకాష్రెడ్డి, అక్షపతి, షాకీర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అసమానతలు లేని రాజ్యంకై ఉద్యమాలకు సిద్దంకావాలి

*భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

ఆర్దిక అసమానతలు లేని రాజ్యంకై పేదలు, వ్యవసాయ కూలీలు ఉద్యమాలకు సిద్దం కావాలని మాజి శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశం స్థానిక సుందరయ్య భవన్‌లో బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా దనికులు మరింత దనికులుగా మారుతున్నారన్నారు. రోజు రోజుకు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ వ్యవసాయ రంగాని న కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్రలు చేస్తుందని, దీనితో పనిచేసుకుని జీవించడానికి ఉపాధిలేక ఉద్యోగాలుపోయి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, మరోపక్క వ్యవసాయ రంగం దెబ్బతిని దానిమీద ఆదారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు, పేదలు, నిరుపేదలు అనేక అవస్తలు ఎదుర్కొంటున్నారన్నారు. బిజెపి పాలనలో మనువాద సిద్దాంతాన్ని మళ్లి ముందు తెచ్చి కులాలు, మతాల పేరుతో ప్రజలను విడదీయాలని చూస్తున్నారన్నారు. నేటికీ పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ




పథకాలు సరిగ్గా అందడంలేదని వీటి సాదన కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు జెల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, సల్లూరి కుమార్, గుంతోజు శ్రీనివాసచారి, సిర్పంగ స్వామి, కోకుంట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్‌ఫేర్

*భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫేర్, ఇన్‌స్పైర్ అవార్డు ప్రదర్శన ఒక చక్కటి వేధిక అని ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ ఆద్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, ఇన్‌స్పైర్ అవార్డు ప్రదర్శణ పోటీలను ప్రభుత్వ చీఫ్ విప్, జెడ్పిచైర్మన్‌లు జ్యోతిప్రజ్వలనగావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ గొంగిడి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శాస్రీ_య పద్దతులే కారణమన్నారు. విద్యా ర్థులు నిరుత్సాహ పడకుండా దైర్యంగా తమ, తమ రంగాల్లో ముందుకు పోవాలన్నారు. క్రమశిక్షణ వ్యక్తి అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని, క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలన్నారు. జెడ్పిచైర్మన్ ఎలిమినేటి



సందీప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠపుస్తకాలకే పరిమితం కాకుండా తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని పరిశీలించాలని ప్రతీ విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ, ప్రత్యేకత ఉంటుందని ఆసక్తులను బట్టి నచ్చిన రంగాలను ఎంపిక చేసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ జీవితానికి విడదీయరాని బందం ఉందని అన్నారు. సైన్స్ వేరు. నమ్మకం వేరని జీవితాన్ని సుఖమయం చేయడానికి ప్రపంచం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి సైన్స్ కారణమన్నారు. శాసనమండలి




సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదంతో పాటు నైతిక విలువలు ఏర్పాలన్నారు. విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి సైన్స్‌లోని నూతన ఆవిష్కరణలే కారణమన్నారు. 233 సైన్స్‌ఫెర్ ప్రదర్శనలు, 85 ఇన్‌స్పైర్ ప్రదర్శణలు వచ్చాయని తెలిపారు. విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శణా స్టాళ్లను జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. వివిద ప్రదర్శణలు ఆసక్తిగా తిలకిస్తూ ప్రదర్శణా అంచాల గురించి ఉత్సాహంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భరణి, ఎంపిపి నరాల నిర్మల, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మండల విద్యాధికారులు, ప్రధానోపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు. మొదటిరోజు జిల్లా పరిధిలోని 15 పాఠశాలలకు చెందిన 2000 మంది విద్యార్థులు ప్రదర్శణను తిలకించారు.



# కార్మిక వ్యతిరేక మతోన్మాద విధానాలపై పోరాటాలకు సిద్దం కావాలి

*భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

బిజెపి మతోన్మాద కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడానికి కార్మికులు సిద్దం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు 3వ మహాసభ బుధవారం స్థానిక ఏఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అదికారంలోకి వచ్చిన బిజెపి కార్మికులకు నష్టం చేసే విదానాలను తీసుకువచ్చిందని, 8 గంటల పనివిదానాన్ని 12 గంటలు చేయడం కోసం లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికుల కనీస వేతనం రూ.4500 లోపు ఉంటే సరిపోతుందని మోడి ప్రభుత్వం చెబుతుందని ఎలా సాద్యమని అన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యావిదానం పేరుతో, పండుగల పేరుతో మతోన్మాదం ప్రవేశపెట్టిందని విమరిశ్ంచారు. సంపద సృష్టికర్తలైన కార్మికులను విస్మరించి యాజమాన్యాలే సర్వస్వం అనే ఆలోచనలో మోడి ప్రభుత్వం ఉందన్నారు. సభ ప్రారంబానికి ముందు సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు దోనూరు నర్సిరెడ్డి జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఎండి.పాష, రమాకుమారి సభకు అద్యక్షతన వహించగా రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, జిల్లా కార్యదర్శి దాసరి పాండు, జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడి వెంకట్‌రెడ్డి, తుర్కపల్లి సురేందర్, కూరెళ్ల రాములు, పైళ్ళ




గణపతిరెడ్డి, బూర్గు స్వప్న, సోములు, గోరుగంటి వెంకటేశం, గడ్డం ఈశ్వర్, మాయ కృష్ణ, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ కెవైసి చేయించుకోవాలి

*మునగాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

పిఎం కిసాన్ పథక లబ్దిదారులు ఈ కెవైసి తప్పక చేయించుకోవాలని ఎవో అనిల్‌కుమార్, ఏఈవో ఉప్పయ్య, ముస్తఫా, భవాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకం కింద నగదు పొందే రైతులు తప్పనిసరిగా ఈ కెవైసి చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కెవైసి చేయించుకోనట్లయితే అనర్హులుగా గుర్తించబడతారన్నారు. రైతుబంధు నగదు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. డిసెంబర్ 12వ తేదీలోగా ఈ కెవైసి చేయించుకోవాలని సూచించారు.

## ఈ కెవైసి చేయించుకోవాలి

*మునగాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

పిఎం కిసాన్ పథక లబ్దిదారులు ఈ కెవైసి తప్పక చేయించుకోవాలని ఎవో అనిల్‌కుమార్, ఏఈవో ఉప్పయ్య, ముస్తఫా, భవాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకం కింద నగదు పొందే రైతులు తప్పనిసరిగా ఈ కెవైసి చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కెవైసి చేయించుకోనట్లయితే అనర్హులుగా గుర్తించబడతారన్నారు. రైతుబంధు నగదు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. డిసెంబర్ 12వ తేదీలోగా ఈ కెవైసి చేయించుకోవాలని సూచించారు.

## సీనియర్ సిటిజన్ మహిళా సంఘం ఎన్నిక

*మునగాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త*



మండల పరిధిలోని మాధవరం గ్రామంలో బుధవారం సీనియర్ సిటిజన్ మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నంద్యాల నారాయణమ్మ, ఉపాధ్యక్షురాలిగా దాసరి వెంకమ్మ, కార్యదర్శిగా గంధం రోశమ్మ, సహాయ కార్యదర్శిగా వలదాసి లింగమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శాఖమూడి నర్సమ్మ, కోశాధికారిగా నలబోలు వెంకటమ్మలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కుంచం రాజ్యంగ, శనగాని పాపమ్మ, గంగుల పుష్పమ్మ, యల్లావులు అమ్మాయమ్మ, పచ్చిపాల చౌడమ్మ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు , ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

*అనంతగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త*



అక్రిడియేషన్‌తో సంబంధం లేకుండా మండలంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గరిడేపల్లి మురళి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా కోశాధికారిగా దయ్యాల మల్లేశ్

*భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*



ఈనెల 5,6న ఆలేరులో నిర్వహించిన డివైఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో డివైఎఫ్ఐ జిల్లా కోశాధికారిగా మండలంలోని హన్మపురం గ్రామానికి చెందిన దయ్యాల మల్లేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి జిల్లా కోశాధికారిగా ఎనున్కున్నందుకు దన్యవాదాలు తెలుపుతూ స్థానిక సమస్యలపై నిరంతర ఉద్యమాలు రూపొందిస్తామన్నారు.

## బీసి విద్యార్థి పోరు యాత్రను జయప్రదం చేయండి

**భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**
ఈ నెల 9న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి రానున్న బీసి విద్యార్థి యువజనుల పోరును పార్టీలకు అతీతంగా జయప్రదం చేయాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహస్వామి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు వివిద కాలేజీల్లో విద్యార్థులతో కలిసి నర్సింహస్వామి ఆద్వర్యంలో విద్యార్థి యువజనుల పోరుయాత్రకు సంబందించి వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసిలకు రాజ్యాధికారం కోసం, రిజర్వేషన్‌ల కోసం, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, యువజనుల ఆత్మగౌరవం కోసం ఈ యాత్ర



మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల నుండి డిసెంబర్ 2న ప్రారంభించడం జరిగిందని, ఈ నెల 9న యాదాద్రి భువనగిరి జిల్లా కు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గాజుల క్రాంతికుమార్, అశోక్‌చారి, సాబంకార్ వెంకటేశం, చిందం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులతో అధికారుల చర్చలు

**భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**
భువనగిరి మండలంలోని బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపూర్ గ్రామస్తుల రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిభిరం వద్ద బుధవారం భూ నిర్వాసితులకు నచ్చచెప్పేందుకు జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డిఓ భూపాల్‌రెడ్డి వచ్చారు. త్వరలో మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, మంత్రి కెటిఆర్‌తో చర్చించి అన్ని నష్టపరిహారాలకు సంబందించి నిధులను తెప్పించడానికి ప్రయత్నిస్తున్నామని దీక్షలు విరమించి సహకరించాల్సిందిగా నిర్వాసితులను కోరారు. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పడంతో సర్పంచ్ పిన్నం లతారాజు, ఉపసర ్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, ఎంపిటిసి ఉడుత శారధ అంజనేయులు మాకు



నష్టపరిహారం పూర్తిగా చెల్లించిన తర్వాతే దీక్షలు విరమిస్తామని అంతవరకు దీక్షలు కొనసాగిస్తామని తేల్చి చెప్పడంతో అధికారులు చేసేదేమీలేక వెనుదిరిగి వెళ్లిపోయారు.

## దాతల బాగస్వామ్యంతో మరింత అభివృద్ధి

**బీబీనగర్, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**
దాతల సహకారంతో గ్రామాల్లో మరింత అభివృద్ధిపర్చనున్నట్లు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్దచెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్టపై రాక్ అండ్ రాక్ ప్రయివేట్ లిమిటెడ్, సియోరా డెవలపర్స్, రేణుక గ్రీన్ హోమ్స్ సంస్థల ఆర్థిక సహకారంతో రూ.40 లక్షల నిధులతో చేపట్టనున్న 1.3 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబివృద్ధిలో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలని, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ముందుకు వచ్చిన దాతలను ఆయన అభినందించారు. చెరువుకట్ట సుందరీకరణగా మార్చడంతో పట్టణ ప్రాంతా ప్రజలతో పాటు పక్కనే ఉన్న ఎయిమ్స్ ఆసత్రికి గ్రామ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. బీబీనగర్ పట్టణం వేగంగా అభివృద్ధిచెందుతున్న నేపద్యంలో భవిష్యత్‌లో ఒక టూరిజం ప్లేస్‌గా కూడా రూపుదిద్దుకోనుందని తెలిపారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి మాట్లాడుతూ



బీబీనగర్ చెరువుపై ఉండే కట్టను ఎప్పటికప్పుడు అభివృద్ధిపర్చేందుకు తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉపసర్పంచ్ దస్తగిరి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు నారగోని మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోలి సంతోష్‌రెడ్డి, నాయకులు మంగ అశోక్, లక్ష్మినారాయణ, పిట్టల శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కాల్వలో గుర్రపు డెక్కఆకు తొలగింపు

**బీబీనగర్, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**



మండలంలోని మక్తానంతారం కత్వ నుండి రాఘవపురం, రుద్రవెల్లి, లక్ష్మిదేవిగూడెం, బ్రాహ్మణపల్లి, బొల్లెపల్లి గ్రామాలకు వచ్చే కాల్వలో బుధవారం మండల రైతు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి స్వంత నిధులతో గుర్రపుడెక్క ఆకు తొలగించినట్లు టిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు బొక్క జైపాల్‌రెడ్డి తన స్వంత నిధులు పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవిగూడెం సర్పంచ్ బస్వారెడ్డి, డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గొర్ల, మేకరల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్, గోడళ్ల బాల్‌రాజ్, ముడుపు రాఖేష్, లక్ష్మయ్య, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాములమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 07 ప్రభాతవార్త :**
మండలంలోని రహింఖాన్‌పేటకు చెందిన టిఆర్ఎస్ నాయకురాలు దుంప రాములమ్మ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ దుంప వెంకటమ్మ, టిఆర్ఎస్ నాయకులు మల్లెల పర్వతాలు, సూదగాని లింగయ్య, కోరె బిక్షపతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్, బాషబోయిన ఉప్పలయ్య, గడ్డమీది రమేష్, బూడిద శేఖర్, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హాజి ఉల్ హరమైన్ గంధం ఊరేగింపు



**భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**
పట్టణంలోని దర్గా అజరత్ హాజి ఉల్ హరమైన్ గంధం ఊరేగింపు హైదరాబాద్ చౌరస్తా నుండి ఈద్గాలోని ధర్గా వరకు ధర్గా కమిటి చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ ముంతాజ్‌పాష ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముంతాజ్ పాష మాట్లాడుతూ 317వ ఉర్సు ఉత్సవాలు ప్రతీ సంవత్సరంలాగ ఈసారి కూడా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ధర్గాపై పూలమాలలు చద్దర్ సమర్పించి ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో వక్ఫ్ ప్రొడక్షన్ కమిటి మెంబర్ ఇండి ఇంతియాజ్ అహ్మద్, ఉపాద్యక్షులు ఇస్తియాక్, బాబర్ అలి, ఇంతియాజ్, శ్యాంశేర్, నాజీర్‌బాయ్, ఇర్ఫాన్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి

**భువనగిరి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**



భువనగిరి పట్టణంలోని రాగపూజిత సాయిబాబ దేవాలయంలో దత్త దేవుని గుడియందు దత్త జయంతి సందర్భంగా అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి శాస్త్ర అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. కన్నులపండుగగా పల్లకీసేవ శ్రీదత్తాత్రేయను పూజించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మంచాల నవీన్, మాదురి, రాములు, నరేష్, షన్ముక్, అశోక్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నహస్తం అందించిన హరిశంకర్ గౌడ్

**గుండాల, డిసెంబర్ 07 ప్రభాతవార్త :**



ఆపదలో మృతిచెందిన కుటుంబాలకు బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ బుధవారం అపన్నహస్తం అందించారు. మండలంలోని అంబాల గ్రామంలో ఇటీవల చనిపోయిన అంబాల రాజు, పెద్దపడిశాల గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో చనిపోయిన రావుల మల్లేశం కుటుంబానికి రూ.5000 చొప్పున వేరు వేరుగా ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే తుర్కలాషపురం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుండి కింద పడి గాయాలపాలైన పొన్నగాని శ్రీకాంత్ గౌడ్‌కు హరిశంకర్ గౌడ్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మరాటి బీరప్ప, దళితమెర్చ మండల శాఖ అధ్యక్షులు చేడె నాగన్న, పెద్దపడిశాల సర్పంచ్ రావుల మల్లేశం, ఆలేరు అసెంబ్లీ బిజెవైఎం కోకన్వీనర్ పింగలి విజయబాస్కర్‌రెడ్డి, మదుకర్‌రెడ్డి, నాయకులు కోడెల రవి, మల్లెంవంతుల కృష్ణ, నత్తి యాదగిరి, నోముల రాములు, జంపాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి వరం

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ వరం అని ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పురపాలక కేంద్రంలోని బాలాజి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ సందర్భంగా అర్హులైన 57 మంది లబ్దిదారులకు రూ.లక్షా 116 చొప్పున చెక్కులతో పాటు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి స్వంత నిధుల ద్వారా జట్టుచీర, దోతిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్



ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, జెడ్పిటిపి కోట పుష్పలత మల్లారెడ్డి, ఎంపిటిసి ఫోరం అద్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం, సిలివేరు బాల్‌నర్సింహా, బొడిగె శంకరయ్య, సీత శ్రవణ్, సీత వెంకటేశం, రావుల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలి

*మోత్కూర్, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

గీత కార్మికుల సంక్షేమానికి వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని జామచెట్ల బావి వద్ద బుధవారం గీత పనివారల సంఘం రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గీతా కార్మికులకు కేంద్ర, రాష్ట్ర గ్రామీణ పట్టణాబివృద్ధి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని గృహ, వాహన, విద్యా, వైద్యం ప్రత్యేక పథకాలను మంజూరు లాంటి నిధుల కోసం వెయ్యి కోట్ల నిధులను తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన కోరారు. కామ్రేడ్ బొమ్మగాని దహ్మబిక్షం 1957 అక్టోబర్ 19,20 తేదిల్లో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్‌లో గీత వృత్తి రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ గీత పనివారాల సంఘం స్థాపించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు గీత పనివారాల సంక్షేమానికి ఏ ప్రభుత్వం సరియైన నిధులు కేటాయించడంలేదని ఆయన విమర్శించారు. గీత పనివారల సంఘం వివిద జిల్లాల ప్రతినిధులు పాల్గొననున్న మహాసభలో గీతా కార్మికుల కొరకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రతీ సొసైటీకి రూ.10 ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ తీర్మానించనున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మోత్కూర్ గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ య్, ఉపాధ్యక్షులు మొదళ్ల కృష్ణ, మాజి అధ్యక్షులు బుర్ర యాదయ్య, అన్నెపు మురళి, గీతా పనివారల సంఘం నాయకులు మొరిగల యాదయ్య, గనగాని కృష్ణ, పుల్కరం మల్లేశం, ఎడ్ల చంద్రయ్య, గనగాని అంజనేయులు, బైరు బిక్షం, మరాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వంత స్థలాలు లబ్దిదారులకు 5 లక్షుల మంజూరు చేయాలి

*మోత్కూర్, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

ఇంటికి స్వంత స్థలం ఉండి అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం నిర్మించుకునేందుకు రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలం రాగిబావి గ్రామ సమావేశం ఎన్నం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే పేదవారికి అర్హత కలిగినవారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారని వీటిని ఆయన నిలబెట్టుకోవాలని వారు కోరారు. స్వంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఇస్తామని ఐటి శాఖ మంత్రి కెటిఆర్ ప్రకటించడం సరియైందికాదని 3 లక్షల నిధులతో ఇంటి నిర్మాణం పూర్తికాదని ఆయన



విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్, మెండు శేఖర్‌రెడ్డి, ఎన్నం కలమ్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రీయ ఎరువుపై దృష్టిసారించాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

రైతులు సేంద్రీయ ఎరువులపై దృష్టిసారించి సాగులో పరిమితంగా ఎరువులను వినియోగిస్తే అధిక దిగుబడిని సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి సుచరిత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో ఆమె వ్యవసాయ అధికారి గిరిబాబుతో కలిసి బుధవారం క్షేత్ర స్థాయిలో వరి పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లడి వరి సాగు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వరి నారుమడి దశలో ఉండడంతో రైతులంతా వ్యవసాయాధికారులను సం ప్రదించి నాట్లు వేయుటకు సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. రైతులు అధిక డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు వరి పొలాల్లో వేయడం వలన భాస్వరం నిల్వలు పేరుకుపోయాయని, ఈ ఎరువుల మోతాదును తగ్గించి భాస్వరంను కరిగించే పిఎస్‌బి బ్యాక్టీరియా ఎరువులు తమ పొలాల్లో వాడాలని తెలిపారు. ఈ ఎరువుతో ఖర్చు తగ్గి, నేల స్వభావం మెరుగుపడి అధిక ఉత్పత్తులు సాధించవచ్చని పేరొ క్నన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలోని రైతు



వేదికలో సిఎం కిసాన్ రైతులతో మాట్లాడుతూ పలువురు రైతులు ఈ కెవైసి చేయించుకోకపోవడంతో పిఎం కిసాన్ లబ్ది పొందలేకపోతున్నారని వెంటనే ఏఈవోలను కలిసి ఈ కెవైసి చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయాధికారిణి కీర్తి, ఏఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోగ నిరోధకత సేవలను బలోపేతం చేయాలి

*బీబీనగర్, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

రోగ నిరోదకత సేవలను బలోపేతం చేయడం కోసం సోషల్‌మీడియా కమ్యూనికేషన్ ద్వారా ప్రజల ఆరోగ్యం మరింత మెరుగు పర్చాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ బాటియా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో రోగనిధక సేవలు బలోపేతం చేయడం కోసం బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, ఇంచార్జ్ డీన్ నితిన్ జాన్, జిప్కొ డాక్టర్ ప్రేమ్, డాక్టర్ ఇంచా, అడీషనల్ ప్రొఫెసర్ డాక్టర్ రష్మి కుందాపూర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారులు, ఫ్యాకల్టి, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణి



*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పల్లెర్ల కవిత, భారతమ్మలకు రూ.లక్ష 116ల కళ్యాణలక్ష్మి చెక్కును సర్పంచ్ జామ యాదయ్య బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిహెచ్ యాదగిరి, వార్డు సభ్యులు ఉన్నారు.

# సిపిఐ నాయకుల ఆరెస్ట్

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 07 ప్రభాతవార్త :*



రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న సిపిఐ నాయకులను ఎస్సై మదు బుధవారం అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల నాయకులు జక్క దయాకర్‌రెడ్డి, గుర్రం రాజమణి, సుల్తాన్ పురుశోత్తం ఉన్నారు.

# విలేజ్ హెల్త్ న్యూట్రీషన్ డే



*బీబీనగర్, డిసెంబర్ 07 ప్రభాతవార్త :*

మండలంలోని కొండమడుగు అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం విలేజ్ హెల్త్ న్యూట్రీషన్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ట్రైనీ డాక్టర్లు అంగన్వాడి కేంద్రంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిద అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సాయిరెడ్డి, డాక్టర్ ప్రవీణ్, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు శోభారాణి, రహీమున్నీస, పద్మ, కమల, సరిత, లావణ్య, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

## తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇస్తున్న ప్రజలకు ధన్యవాదములు



*సూర్యాపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం డిసెంబర్ నెల ఒకటవ తేది నుండి 15వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం నాడు పట్టణంలోని 35 వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్య క్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడంలో పట్టణ ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందికి పూర్తిగా సహ కరిస్తున్నారని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్యక్రమం, హరితహారం వంటి పనులు నిర్వహించాలనే మంత్రి జగదీష్ రెడ్డి ఆలోచనల మేరకు పట్టణంలో ప్రతి కార్య క్రమంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని చెప్పారు. 35 వ వార్డులో ప్రజలు ప్లాస్టిక్ కు బదులుగా చేతి సంచులు వాడడం చాలా సంతోషంగా వుందని, వార్డులో బెల్లి క్రష్ణకుమారి తన ఇంటిలో కంపోస్టు ఎరువు తయారు చేయడం పట్ల ధన్యవాదములు తెలిపారు. సూర్యాపేట పట్టణంలో పర్యావరణ పరిరక్షణ, హరితహారం తో పాటు ప్రజలు తమ డాబాల మీద కూరగాయలు పండిస్తున్నారని, ఇది ఒక శుభ పరిణామమని, ప్రజలు తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీ కమీషనర్ సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీ వారు ప్రతి ఇంటి ముందు చెట్లు నాటారని, ప్రజలు వాటిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడంపై ప్రజల నుండి మంచి స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ప్రజల ఆరోగ్యం కొరకు పారిశుధ్య కార్యక్రమం, దోమల మందు ఫాగింగ్ చేయడంతో పాటు, ప్రతి రోజు చెత్త సేకరణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీ విద్య కరుణాకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జ్యోతి కరుణాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లు శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, వార్డు ఆఫీసర్ నాగమణి, ఆశా కార్యకర్తలు ధనమ్మ, షమిన్ సుల్తానా,ఆర్ పి డి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాయే అందరికీ అండ

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



*దేవరకొండ, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*

గులాబీ జెండాయే అందరికీ అండ అని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ ప్రజలందరికీ శ్రీరామరక్ష అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు, బుధవారం దేవరకొండ మండలం దుబ్బతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బుడ్డ తండాకు చెందిన 30 మంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు, రైతులకు నిరంతరం కరెంటు అందించి అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు , ఎనిమిదేండ్లుగా రాజకీయాల కతీతంగా టిఆర్ఎస్ పరిపాలన కొనసాగు తుందన్నారు, ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు, టిఆర్ఎస్ పార్టీలో రూ. 100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు, టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో గ్రామాల, పట్టణాల రూపు రేఖలు మారిపోయాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, జడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, టిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచులు నేనా వత్ శ్రీను నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్, కావటి ఆంజనేయులు, మాచర్ల అంజయ్య, రమావత్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు,

# అభ్యర్దులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

## పోలీస్ కానిస్టేబుల్,ఎస్.ఐల శారీర ధారుఢ్య పరీక్షల హాజరవుతున్న అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

## ఈ నెల 8వ తేదీ నుండి జనవరి 04 వరకు దేహదారుఢ్య పరీక్షలు



*సూర్యాపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*

ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించిన కానిస్టేబుల్/ యస్. ఐ అభ్యర్థులకు ఈ నెల 8 తేదీ నుండి జనవరి 04 వ తేది వరకు రాష్ట్ర పోలీసు నియామక బోర్డు వారు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు అని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపినారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించి దేహదారుఢ్య పరీక్షలు హాజరవుతున్న అబ్యర్థులకు ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపినారు. అభ్యర్థులు లక్ష్య సాధనకు కష్టపడి కృషి చేయాలి అని, పట్టుదలతో ప్రయత్నం చేస్తే విజయం సాధిస్తారు అన్నారు. వత్తిడికి గురి కాకుండా ఉండాలని కోరినారు. సూర్యాపేట జిల్లా అభ్యర్థులకు నల్గొండ జిల్లా మేకల అభినయ్ స్టేడియం దేహదారుఢ్య పరీక్షలు ఉంటాయి. రాష్ట్ర పోలీస్ నియామక మండలి వారు జారీ చేసిన అనుమతి/సమాచార పత్రంలో చూపిన తేదీలో, తెలిపిన దేహదారుఢ్య పరీక్షా సెంటర్ నందు అభ్యర్థులు సరైన సమయానికి హాజరు కావాలని ఎస్పీ తెలిపినారు. ఈ పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయి, అభ్యర్దులు మాయ మాటలు నమ్మొద్దు పోలీస్ ఎంపిక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా కొనసాగుతుందని ఎవరైనా తప్పుడు మార్గంలో ఉద్యోగం ఇప్పిస్తామని లేదా మీకు ఉద్యోగం వచ్చేవిధంగా సహాయం చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. రాష్ట్ర నియామక మండలి జారీ చేయబడిన అనుమతి పత్రంలో చూపిన సూచనలు, నా భందనలు తప్పకుండా పాటించాలి అని ఎస్పీ కోరినారు.

# ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి

*సూర్యాపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రం సాయి నగర్‌లో గల సాయిబాబా దేవాలయ ఆవరణలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుధవారం దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి,రకరకాల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సవరాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు పోలా చిన్న పురుషోత్తం రావు,భక్తులు, డాక్టర్లులు మీనాక్షి, రవీందర్,అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పెంట శ్రావణిని అభినందించిన జిల్లా కలెక్టర్

*రాజాపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రం కు చెందిన మాంటిస్సోరి హై స్కూల్ విద్యార్థిని జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ అవార్డు 2021-2022 విద్యా జ్యోతి హై స్కూల్ రాయిగిరి లో నిర్వహిస్తున్న ప్రదర్శనలో పదవ తరగతి చదవుతున్న పెంట శ్రావని తాను తయారుచేసిన చేసిన సైన్స్ ప్రదర్శన ఆటోమెటిక్ మెడిటేషన్ అలారం ఫర్ ఓల్డ్ ఏజ్ పీపుల్స్ ను జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి , జడ్పీ చైర్మన్ చైర్మన్ ఎ సందీప్ రెడ్డీ , ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డీ , డివో నారాయణరెడ్డి ,పలువురు ఎంఈఓ లు,జిల్లా త్రస్మ అధ్యక్షులు జలంధర్ రెడ్డి పరిశీలించి అభినందించారు. ఆటోమేటిక్ మెడిటేషన్ ఫర్ ఓల్డ్ ఏజ్ పీపుల్స్ కాన్సెప్ట్ బాగుంది అని ఓల్డ్ ఏజ్ వాళ్ళకు బాగా అవసరం వస్తుంది అని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. బువనగిరి మండలం రాయగిరి విద్యాజ్యోతి హైస్కూల్ లో 60వ సైన్స్ గణిత మరియు పర్యావరణ ప్రాజెక్ట్ ప్రదర్శన లో అత్యుత్తమంగా వెంకటేశ్వరావు అని ప్రాజెక్టు ఆలోచించే విధంగా నవీన విధానాలకు అవసరంగా ఉందని కితాబు ఇచ్చారు ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి , అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి , జిల్లా ప్రజా పరిషత్తు సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి , ఎంపీపీ నరాల నిర్మల , జడ్పిటిసి బీరు మల్లయ్య , డీఈవో నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మండల పూజా మహోత్సవం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*



పట్టణంలోని మణికంఠనగర్‌లో గల శ్రీశ్రీ మణికంఠస్వామి దేవస్థానం నందు బుధవారం ఘనంగా మండల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మణికంఠ స్వామిని వేడుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహాభిషేకాన్ని నిర్వహించి అన ంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పున్న గణేష్, శ్రీనివాస్, దాసరి శంకర్ యాదవ్, గోగుల వంశీధర్ యాదవ్, అయ్యాడపు నర్సింహారెడ్డి, కొప్పుల వెంకట్‌రెడ్డి, దోనూరు నరేందర్‌రెడ్డి, బచ్చు మదన్‌మోహన్, కోమటిరెడ్డి పృథ్వీరెడ్డి, కూరెల శంకనర్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ 2022 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*



జిల్లాలోని కేతేపల్లి కెజిబివి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం. నిఖిత వాద్య సంగీతం విభాగంలో రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో ప్రధమ స్థానం పొంది 2023 జనవరిలో భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు అర్హత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని నిఖిత, గైడ్ టీచర్ రమ్యలను డీఈవో అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆశాభావం వ్యక్త ం చేశారు.